నవతెలంగాణ

1

వరంగల్-ములుగు

బుధవారం సెప్టెంబర్ 25, 2024

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

26న మండల కేంద్రాలు,

27న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు

నవతెలంగాణ-నర్సంపేట

సర్పంచ్, ఎంపిటిసీలకు పెండింగ్‌లోని బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సర్పంచ్, ఎంపీటీసీలో ఫోరం డిమాండ్ చేసింది. మంగళవారం పట్టణంలోని పద్మ శాలి ఫంక్షన్‌హాల్‌లో 6 మండలాల మాజీ ప్రజాప్రతినిధుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం గౌర వాధ్యక్షులు నామాల సత్య నారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్



మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేపట్టిన సర్పంచ్, ఎంపీటీసీలకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించలేదన్నారు. వారి కుటుంబాలు ఆర్థికంగా చితికెలబడి రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 26న ఎంపీడీవో కార్యాలయాల ఎదుట శాంతియుతంగా ధర్నా నిర్వహించి 27న జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వాలని సమావేశం నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నానబోయిన రాజారాం, మాదాసి రవి, తిరుపతి రెడ్డి, అనుముల కుమార్ స్వామి పాల్గొన్నారు.

ఎంజీఎం ఆసుపత్రిలో సేవ సే సీఖేన్-2024

నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌లోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ సే సీఖేన్-2024 అనే అనుభవాత్మక అభ్యాస కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంజీఎం ఆసుపత్రి సూపరింటిండెంట్, అదనపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ సిహెచ్ మురళి ఆధ్వర్యంలో మేరా యువ భారత్ తరపున జిల్లా అధికారి అన్వేష్ చింతల హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమం కోసం మై భారత్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 12మంది



అభ్యర్థులలో, చైతన్య డీమ్డ్‌టుబీ యూనివర్సిటీకి చెందిన 5మంది విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. ఈ అనుభవాత్మక అభ్యాస కార్యక్రమం ద్వారా యువతకు ఆసుపత్రి సేవలపై అవగాహన కల్పించారు. వారిలో సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వైద్య రంగంలో ప్రాయోగిక అనుభవాన్ని పొందడమే కాకుండా, సమాజ సేవలో తమవంతు పాత్రను నిర్వహించే అవకాశం కూడా లభిస్తుందన్నారని స్పష్టం చేశారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

డీఆర్డీడీవో కౌసల్యాదేవి

నవతెలంగాణ-పర్వతగిరి

రైతులకు అందించిన మొక్కలు, రోడ్డు సైడు నాటిన మొక్కల సంరక్షణను సరిగా చూసుకోవాలని డీఆర్డీవో కౌసల్యాదేవి అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో మంగళవారం 16వ విడత సోషల్ ఆడిట్ జరిగింది. ముందుగా ఆఫీస్ ఆవరణలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కనాటి అనంతరం ఉపాధి హామీ సిబ్బంది,



పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బందం సభ్యులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా 33జీపీలకు సంబంధించి గత సంవత్సర కాలంలో నిర్వహించిన పనుల వివరాలను సోషల్ ఆడిట్ బందం చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటినచోట చనిపోతే వాటి స్థానం లో మొక్కలు నాటించాలనిసూచించారు. రికార్డులో ఎన్ని మొక్కలు ఉంటే ఫీల్డ్‌పై కూడా ఉండేలా చూసుకోవాలన్నారు. నర్సరీల ద్వారా ప్రజలకు అవసరమయ్యే మొక్కలు అందించాలన్నారు. మాస్టర్ రోల్స్ లో తప్పులు లేకుండా, పనికి ఒకరికి బదులు మరొకరు రాకుండా చూసుకోవాలన్నారు. జాబ్ కార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, కూలీలకు ఇచ్చే పేమెంట్ స్లిప్పులను వారానికోసారి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ పద్మనాభరెడ్డి, ఏపీవో సుశీల్‌కుమార్, ఈసీ రాజు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

నిత్యం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే టీచర్లు ఈ నెలలో పదవి విరమణ పొందే కండక్టర్ మంగళవారం వరంగల్ జిల్లా పర్వతగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా సన్మానించారు. హన్మ కొండ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మేకల పుష్ప వరంగల్-అన్నారం బస్సు లో డ్యూటీ నిర్వహించేది. ఆమె బస్సులో ప్రయాణించే ప్రయా ణికులతో మమేకమై ఆత్మీయంగా పలకరిస్తూ ప్రతి వారిని ప్రేమగా చూసేదని సన్మాన కర్తలు అన్నారు. ఈ



సందర్భంగా ఆమెను బస్సు నుంచి వేదిక వద్దకు పూలు చల్లుతూ తీసుకవచ్చి పూలదండలు, శాలువాతో ఘనంగా సన్మానించి పట్టుచీర షీల్డును అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రాములు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సోమేశ్వర్, సారంగపాణి, వేణు, దేవేందర్, అశోక్, రజిత, సీర్పీ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో బుధవారం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ అపర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన 15 సీట్లకు(ఎంపీసీ-, బైపీసీ-)లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు, మార్చి2024 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు కళాశాలలో నిర్వహించబోయే స్పాట్ అడ్మిషన్లకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల మధ్య తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్ సీజ్

డ్రైవర్లు, ఓనర్ల పై కేసు నమోదు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలం అనంతారం వద్ద అక్రమంగా మట్టి తరలిస్తున్న 3ట్రాక్టర్లు, ఒక టిప్పర్‌ను సీజ్ చేసి డ్రైవర్లు, ఓనర్ల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న డ్రైవర్లు పేర్వాల బాలరాజు, మేకిరి రంజిత్, ఎం రాజు, మేకిరి సతీష్‌పై, ఓనర్లు పేర్వాల రమ, పేర్వారమ్ తిరుపతి, నల్లపు అనిల్‌పై కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

గంజాయి ముఠా సభ్యులు అరెస్ట్

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణంలో మంగళవారం విశాఖపట్నం నుంచి ఢిల్లీకి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న బీహార్‌కు చెందిన ఏడుగురు ముఠా సభ్యులో నలుగురిని అరెస్టు చేసి, మరో ముగ్గురి కోసం గాలింపు చేస్తున్నట్లు వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ రావు తెలి పారు. వారివద్ద నుంచి 27.41 కిలోల



ఎండు గంజాయి, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు వివేక్‌కుమార్ మిశ్రా,ధర్మేందర్ మలాకర్, బాబీ దేవి, ద్రౌపతిదేవిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎర్ర మల్లయ్య, బైకని రాజ కొమురయ్య మృతి చెందగా గ్రామ ఆదర్శ యూత్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల చొప్పున బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాలకు సహాయక చర్యలను భవిష్యత్తులో అందజేస్తామని ఈ సందర్భంగా యూత్ సభ్యులు చెప్పారు.

రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ కార్యవర్గ సమావేశానికి హాజరైన జిల్లా ఉద్యోగులు

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జెసి కార్యవర్గ సమావేశానికి ములుగు జిల్లా జేఏసీ ఉద్యోగులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోలురాజు మేడి చైతన్య ఆధ్వర్యంలో హాజరయ్యారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ యొక్క విస్తృతస్థాయి సమావేశం హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోమంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జేఏసీ కార్యవర్గన్ని ఎన్నుకోన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల అన్ని రకాల పెండింగ్ సమస్యల గురించి విస్తతస్థాయి చర్చ నిర్వహించి 44అంశాల పైన తీర్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, భూక్య లాల్‌నాయక్, కోశాధికారి, ములుగు సిటీ యూనిట్ కార్యదర్శి టి.ప్రదీప్, వెంకటాపురం యూనిట్ ప్రెసిడెంట్ సిహెచ్ వేణు, ఎటూర్ నాగారం యూనిట్ కార్యదర్శి శ్రీ బి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదల పక్షాన నిలబడేది 'నవతెలంగాణ'

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు,ప్రముఖ విశ్లేషకులు బండారి రవి కుమార్

నవతెలంగాణ-వరంగల్

నిరుపేదల పక్షాన నిలబడేది నవ తెలంగాణ దిన పత్రిక అని రవి కుమార్ అన్నారు. హన్మకొండ రామ్ నగర్‌లో రైతు చికెన్ బజార్ వద్ద మంగళ వారం నవతెలంగాణ దిన పత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా విలేకరుల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఇటీవల కాలంలో ఏచూరి సీతారాం మృతి చెందడం పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్టుబడికి కట్టు కథలకు పుట్టిన విష పుత్రికలే పత్రికలు అని శ్రీ శ్రీ అనిన మాటలను గుర్తు చేశారు. నవతెలంగాణ దినపత్రికలో పని చేసే విలేకరులు దేశం అభివృద్ధి వార్తలు రాయాలని సూచించారు. ఇందులో పని చేసిన వారే నిజమైన దేశభక్తులు అని తెలిపారు.



భారత దేశ రాజ్యాంగ వ్యవస్థలో నాలుగో స్తంభం జర్నలిజం అని పేర్కొన్నారు. అనేక సమస్యలను వెలికి తీసినది నవ తెలంగాణ దిన పత్రిక అని కొనియాడారు. పెట్టుబడి దారి వ్యవస్థ తన వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి ఎక్కువ దృష్టి కేంద్రీ కరిస్తున్నాయి, కానీ నవతెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకొనేలా వార్తలు రాయాలని సూచించారు. విలేకరిగా ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకోవాలన్నారు. ప్రతి విలేకరి ఒక చరిత్రను సృష్టించుకోవాలన్నారు. పభుత్వ రంగ సంస్థలన్నీ ప్రయివేటుపరమైతే నిరుపేదలు వ్యవ సాయం, విద్యుత్,సింగరేణి , వంటి ప్రభుత్వ రంగ సంస్థలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం భవిష్యత్‌లో ఏర్పడ తుందన్నారు. అందుకే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి నవతెలంగాణ దినపత్రిక ముందు వరు సలో నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేకతను సంతరించుకున్న విలేకరుల అందరికీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ జనరల్ మేనేజర్ వెంకటేష్, మొఫిషల్ ఇంచార్జ్ వేణుమాధవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా రీజనల్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు, ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసగర్, డెస్క్ బాధ్యులు క్రాంతికుమార్, మహేష్, రమాదేవి, శ్రీనివాస్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీళ్ల చెరువుకు పూర్వ వైభవం తెస్తా

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి గ్రామానికి, కాకతీయుల కాలం నాటి ఘన చరిత్ర కలిగిన మంచినీళ్ల చెరువుకు పెను ప్రమాదంగా శ్రీ సత్య నారాయణ స్వామి హచరీస్ ఉందని గత కొంతకాలంగా 'నవతెలంగాణ' దిన పత్రికలో పలు కథనాలు ప్రచురితం కావడంతో గ్రామ యువత ముందుకు వచ్చి గ్రామ పరిరక్షణ కమిటీగా ఏర్పడి సేవ్ మంచినీళ్ల చెరువు అనే నినాదంతో ఉద్యమాన్ని ప్రారంభించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చెరువును సంద ర్శించారు. చెరువు నీళ్ల దుర్గంధం వెదజల్లడానికి కారణాలను, పౌల్ట్రీ హచరీస్ నుండి వచ్చే వ్యర్థాలను నిర్మూలించడానికి స్థానికులతో మాట్లాడారు. తదుపరి సంబంధిత శాఖ అధికారులతో ఫోనులో



మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన చెరువుకు పూర్వ వైభవం తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని హుకుం జారీ చేశారు.

పౌష్టికాహారం ఆహారం నాణ్యమైన విద్య అందించాలి

విద్యార్థినిలకు పౌష్టిక ఆహారం నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో ఉన్న కేజీవిపి హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినిలతో మాట్లాడారు. వంట గదిని పరిశీలించి వండిన భోజనాన్ని విద్యార్థినిలకు వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాటా డుతూ తల్లిదండ్రులకు దూరంగా ఉండే విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రేమ ఆప్యాయతతో ఉండాలన్నారు. బాలికల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. విద్యార్థినీలు చదువులో ఉన్నతంగా రాణించి హాస్టల్ కు ఉపాధ్యా యులకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని వ్యాఖ్యానించారు. ఆమెతో పాటు తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు హమ్యానాయక్, మండల పార్టీ అధ్య క్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, వెంకన్న, ఉల్లెంగుల నర్సయ్య, గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

జర్నలిస్టుల గుడిసెలు తొలగించడం సరికాదు

రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షులు బేతి సతీష్

పాలంపేట రహదారిపై జర్నలిస్టుల ధర్నా

సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తహసిల్దార్, ఎస్ఐ హామీ

నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల గుడిసెలను రెవెన్యూ అధికారులు తొలగించడం సరైంది కాదని రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షులు బేతి సతీష్ అన్నారు. వెంకటా పూర్ మండల జర్నలిస్టులు మండలం పాలంపేట గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గత పది నెలల క్రితం గుడిసెలు వేసుకున్నారు. ఇదే అంశంపై పలుమార్లు మంత్రి సీతక్కతో సహా కలెక్టర్,



తహసిల్దార్‌కి వినతిపత్రం అందించారు. జర్నలిస్టుల వినతికి స్పందించిన మంత్రి సీతక్క పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. అయినప్పటికీ మంగళవారం వెంకటాపూర్ రెవెన్యూ అధికారులు పాలంపేటకు చేరుకొని జర్నలిస్టులు వేసుకున్న గుడిసెలను తొలగించడం ప్రా రంభించారు. ఈ విషయం తెలుసుకున్న వెంకటా పూర్ జర్నలిస్టులు వెంటనే పాలంపేటకు చేరుకొని గుడిసెల తొలగింపును అడ్డుకుని రహదారిపై ధర్నాకు దిగారు. రాకపోకలు నిలిచిపోగా ఘటనా స్థలానికి ఎస్సై, తహసీల్దార్ చేరుకుని ఉన్నత అధికా రులతో మాట్లాడి జర్నలిస్టుల సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో జర్నలిస్టులు ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా రామప్ప జర్నలిస్టు సొసైటీ అధ్యక్షులు బేతి సతీష్‌మాట్లాడారు. జర్నలిస్టుల సమస్య పరిష్కారం కొరకు అధికారులు కృషి చేయాలని కోరారు. పాలంపేటలో జర్నలిస్టులు గుడిసెలు వేసుకున్న స్థలాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని వేడుకుంటున్నమన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు దేశిని మహేందర్, గొరంటాల విజయ్, తీగల యుగంధర్, రంగిశెట్టి రాజేందర్, కేతిరి బిక్షపతి, అలుగొండ రమేష్,మునిగాల రాజు, బానోత్ యోగి, దేశిని వినీల్, ఆకుల రామకష్ణ, ఎలగందుల శంకర్, దండపెల్లి సారంగం, గట్టు ప్రశాంత్, బిరేల్లి రమేష్, పిల్లలమర్రి శివ, రామ్, తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ములుగు పోలీస్‌ల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

పోటీలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ-ములుగు

జాకారంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల అనుసారం డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగంగా ములుగు జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం యువతకు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ప్రతి మండలం నుండి గెలుపొందిన టీంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శివరీష్ వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గల యువత



నైపుణ్యం ప్రపంచానికి తెలియాల్సి ఉందని, ఆటలను ఉల్లాసానికే కాకుండా భవిష్యత్తుగా కూడా తీసుకో వాలని, జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాల లో అవకా శాలు కూడా కల్పించడం జరిగినదని తెలిపారు. ములుగు జిల్లా యువతని పోలీస్ శాఖ తరపున కోరేది ఒకే విషయమని, మీ గ్రామాలలో గంజాయిని అమ్మేవారు లేదా సేవించేవారు, ప్రభుత్వ స్థలాల్లో లేదా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని స్థానిక ఎస్సై, సీఐ అధికారులకు అందజేయాలని తెలిపారు. పోటీలో ఒక జట్టు గెలవాలంటే ఆ జట్టులోని సభ్యులందరూ కలిసికట్టుగా ఏలా పోరాడుతారో ఈ డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలంటే యువత, ప్రజలు, పోలీస్ ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడుతేనె విజయం సాధించగలు గుతామని అన్నారు. డ్రగ్స్‌ను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి మహేష్ బిగితే, అదనపు ఎస్పీ ఏఆర్ సదా నందం, ములుగు డిఎస్పి ఎన్ రవీందర్, డిసిఆర్బి డీఎస్పీ రాములు, సీఐ ములుగు సీఐ, పస్రా, సీఐ వెంకటాపురంతో పాటు జిల్లాలోని పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

టొబాకో రహిత గ్రామాలు ఏర్పడాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ

నవతెలంగాణ-వరంగల్

టొబాకో రహిత గ్రామాలు ఏర్పడేటట్లు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు.ఏవివి జూనియర్ కళాశాలలో టొబాకో రహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి నుంచి 60 రోజుల వరకు ప్రతి పాఠశాలలో ప్రతి కళాశాలలో, యువతకు టొబాకో పైన అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం జిల్లా టొబాకో నియంత్రణ అధికారి డాక్టర్ గోపాల్ రావు



మాట్లాడుతూ సిగరెట్లు తాగడం వలన వివిధ రకాలైన క్యాన్సర్ వ్యాధులు గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల, పెద్ద పేగు, బ్రెస్ట్, చర్మ క్యాన్సర్ బారిన పడి ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. జిల్లా పొగాకు నియంత్రణ అధికారి తన టీం ద్వారా జన సమూహము వద్ద ఎవరైనా సిగరెట్లు తాగిన, పొగాకు ఉత్పత్తులు వాడిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు తాగిన వారికి జరిమానా, జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ టొబాకో రహిత సమాజం కొరకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏవీవీ కళాశాల ప్రిన్సి పల్ భూజేందర్‌రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాసరావు ,ఎన్ సిడి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ ప్రకాశ్‌రెడ్డి, సోమేశ్వర్, నర్మదాలక్ష్మి, పద్మ, రాజేష్ ఖన్నా పాల్గొన్నారు.

62క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఇద్దరిపై కేసు నమోదు

ద్విచక్ర వాహనం, వేయింగ్ మిషన్ స్వాధీనం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలోని



మల్లికార్జున రైస్ మిల్లుపై పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారులు మంగళవారం దాడి చేసి 62 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. చంద్రుగొండకు చెందిన బిల్లు యజమాని సంఘని సూరయ్య, రామన్నపేట తండాకు చెందిన బియ్యం తీసుకువచ్చిన మరొక వ్యక్తి జటోత్ యాకూబ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ చెప్పారు. 62 క్వింటాళ్ల బియ్యంతో పాటు టీవీఎస్ చాంప్ బండి, ఒక వేయింగ్ మిషన్ స్వాధీన పరచుకుని, బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించి తదుపరి విచారణకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కళాశాల హాస్టల్ మంజూరు చేయాలి

ఈ నెల 27న హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రంజిత్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ విద్యార్థులకు కళాశాల హాస్టల్ మంజూరు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ సభ్యులు వంకాయల రంజిత్ మంగళవారం డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతం నుంచి జిల్లా అధికారులకు అనేకసార్లు ఎస్సీ విద్యార్థులకు కళాశాల హాస్టల్ మంజూరు చేయాలని తెలియజేసినగానీ, దున్నపోతు మీద వర్షం పడినట్టే చేస్తు న్నారన్నారు. పేద మధ్య



తరగతి విద్యార్థులు చదువుకోవాలంటే రూములు కిరాయిలకు కట్టి ఉండాలంటే ఉండలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. చదువులు మార్గం మధ్యలోనే ఆగిపోతున్నాయని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరు కలిసి ఎస్సీ విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని కళాశాల హాస్టల్ మంజూరు చేయాలని, ఈ నెల 27న హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, శివ, సునీల్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

పల్లెల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. మంగళవారం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అబ్బాపూర్ గ్రామ ఆవాసాలు బాణాలపల్లి, కుమ్మరపల్లి ,శ్రీరాములపల్లిలలో ఎనిమిది(8) మంది డాక్టర్లతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్



అప్పయ్య, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, ఏఎంఒ దుర్గారావులతో గ్రామాలలో వాడవాడకు ,ఇంటింటికీ సందర్శించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి నిల్వలలోని లార్వాను చూపిస్తూ వీటి ద్వారానే మలేరియా డెంగ్యూ మొదలగు సీజనల్ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని ప్రజలకు సూచించారు. మెగా వైద్య శిబిరానికి 363 ఓపి, 16 మంది జ్వర పీడితుల వారికి మలేరియా,డెంగ్యు ఆర్డిటి టెస్టులు చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన మిగతా రోగులకు, బీపీ, షుగర్ వంటి పరీక్షలు చేసి తగిన మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్ సింగ్, డాక్టర్ దీపిక, డాక్టర్ దీప్తి, డాక్టర్ నవ్యరాణి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ నందకిషోర్, జితేందర్, డాక్టర్ నవ్యశ్రీ, గ్రామ ప్రజాప్రతినిధులు పల్లె జైపాల్‌రెడ్డి, నల్లెల ఆనంద్, కైదిరి మొగిలి, నాగు బాపూరావు, చదువు రాంరెడ్డి, ఆరెంధుల కుమారస్వామి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో జాతీయసేవా దినోత్సవం

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటయ్య నేతత్వంలో కార్య క్రమాన్ని చేపట్టగా కళాశాల ప్రిన్సిపాల్ రేణుక ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సేవ పథకంపై దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులు అధ్యా పకులు కలిసి కళాశాల ప్రాంగ ణంలో గల చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి కళాశాలలోని రోడ్డును శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా, సంపత్, మున్నిరమేష్, శేఖర్, జీవవేణి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మనం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చౌలం శ్రీనివాస్

'స్వచ్ఛతా హి సేవ'లో విద్యార్థులతో ర్యాలీ

నవతెలంగాణ -తాడ్వాయి

పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత అని మనం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చౌలం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విద్యా ర్థులతో కలిసి ర్యాలీ నిర్వ హించారు. గ్రామపంచాయతీ సిబ్బంది బస్టాండ్‌లోని చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్



వాడకం ఎక్కువై వాతావరణం కాలుష్యత సమతుల్యానికి తేడా ఏర్పడి అనారోగ్య, భూతాపం వరదలు సునామీ సుడిగాలు అడవుల దహనం తదితర అంశాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలన్నారు. దీనికి విద్యార్థుల కషి ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. పచ్చని మొక్కలు నాటడం వల్ల ప్రాణవాయువు మన ఆరోగ్యం, జంతు జీవాలకు ప్రాణకోటికి ప్రాణవాయువు లభిస్తుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి అన్నారు. కార్యక్రమంలో తాడ్వాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి రేగ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) పసర గ్రామ మహాసభ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహి స్తున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి నాగరాజు తెలిపారు. మంగళవారం పసర గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముందస్తు సమావేశం తర్వాత నాగరాజు మీడియాతో మాట్లాడారు. నేడు నిర్వహించే సమావేశంలో భవిష్యత్ కర్తవ్యాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు నూతన గ్రామ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలి

- హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారుకావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇందిరా మహిళశక్తి ద్వారా లబ్ధిపొంది జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సహాయ సహకారంతో కావేరి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ క్యాంటీన్‌ను కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2024-25 వార్షికబడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత నిస్తూ బడ్జెట్‌లో వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. మ హిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి' పథకానికి రూపకల్పన చేసిందని ఈ పథకం ద్వారా 63 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏటా 5వేల గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ది చేకూరే విధంగా కార్యాచరణ చేపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ-డిఆర్డిఓ నాగపద్మజ,ఎపిడి సుదీర్ , తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సెర్ప్-డిఆర్డిఏ డీపీఎం ప్రకాష్, అనిల్‌కుమార్, దాసు, ఏపీఎంలు ప్రభాకర్, రవీందర్, దేవానందం, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్స్ దుర్గం అనురాధ, అరుణ, సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, రమ్య, అనిషా, మాధవి, వివోఏలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి

గర్భిణీ స్త్రీలందరూ పౌష్టికాహారం తీసుకుంటూ కచ్చితంగా క్యాల్షియం, ఐఎఫ్ఏ మాత్రలువాడాలని ఆరోగ్యవంతమైన శిశువుకి జన్మనివ్వాలని హనుమకొండ డిడబ్ల్యూఓ రాజమణి అన్నారు. పోషణ మాసం సందర్భంగా మంగళవారం హనుమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ స్థాయిలో హనుమకొండలో పోషణ మేళా సిడిపిఓ విశ్వజా అధర్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ సుమలత, ఈఓ సింధు, డిపిఏ స్వాతి, సూపర్‌వైజర్లు, గర్భిణీలు, చిన్నారులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రానికి చెందిన కొట్టే శ్రీనివాస్ ఇటీవలమరణించగా వారి కుటుంబానికి 1999-2000 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు మృతుడి సతీమని, ఇద్దరు కుమారులకు మంగళవారం రూ.61వేలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీను కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామన్నారు.

ఎమ్మెల్సీ కోదండరాంకు టీజీఓల సన్మానం



నవతెలంగాణ-సుబేదారి

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను టిజీఓ అధికారుల సంఘం, టీచర్స్,వర్కర్స్, పెన్షనర్స్ జెఏసి ఘనంగా సన్మానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఉమ్మడి వరంగల్ జిల్లా టి జీ ఓస్ అసోసియేషన్ పక్షాన సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు, జనగామ జిల్లా అధ్యక్షులు అమ్జద్‌అలీ, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, ఆస్నాల శ్రీనివాస్, నాగ నారాయణ, కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

దామగుండం అడవిని కాపాడుకుందాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశ భద్రత పేరుతో ఇండియన్ నేవీ వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ అడవుల్లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం హన్మకొండలోని అశోక జంక్షన్ వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియచేశారు. ఈ నిరసన కార్యక్ర మాన్ని ఉద్దేశిస్తూ ఆసంఘ రాష్ట్ర కన్వీనర్, కో-కన్వీనర్లు శ్రావణ్, గణేష్‌లు మాట్లాడుతూ దాదాపు 3వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న దామగూడెం అడవిలో వన్య ప్రాణులు, ఔషధ మొక్కలతోపాటు లక్షల చెట్లు లోఫ్రీక్వెన్సీ రాడార్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడం వలన పర్యావరణం దెబ్బతిని ఆ అడవిని నమ్ముకొని జీ విస్తున్న ప్రజలు ఉపాధి కోల్పోతారన్నారు. ఈ కార్యక్రమంలో శివ, శర త్, అనిల్, అభినయ్, శిరీష, చందన, కళ్యాణి, జయరాం, అభిషేక్‌లు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో రెండోరోజు కొనసాగిన తనిఖీలు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం అసిస్టెంట్ రిజిస్టర్ రాధిక, సీనియర్ ఇన్స్పెక్టర్ అఫ్జల్ రెండో రోజు రికార్డులు తనిఖీ చేసి విచారణ చేపట్టారు. తనకు తెలియకుండానే పంటరుణాలు పెంచి రాయడంతో రుణమాఫీ జరగలేదని, తనకు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ కందగట్ల రవి డిసిఓకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై డిసిఓ ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాధిక, సీనియర్ ఇన్స్పెక్టర్ అఫ్జల్ సోమ, మంగళవారం కార్యాలయంలో రికార్డులను తనిఖీచేశారు. పిఏసిఎస్ బ్యాంకు ఖాతాలను పరిశీలించారు. ఇంకా తనిఖీలు కొనసాగుతున్నాయని తనిఖీలు పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. డిసిసిబి సీఈవో వజీర్ సుల్తాన్, డిసిసిబి ఆత్మకూర్ బ్రాంచ్ మేనేజర్ హరిత పిఏసిఎస్ కార్యాలయాన్ని సందర్శించి సీఈఓ రాజమోహన్‌తో మాట్లాడి వివరాలు సేకరించి వెళ్లిపోయారు.

వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉంటా

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల నగరానికి చెందిన డెస్క్ జర్నలిస్ట్ కర్ణకంటి రామకృష్ణాచారి గుండెకు కంతిఏర్పడి తీవ్ర అనారోగ్య సమస్య వచ్చింది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఎంతో క్లిష్టమైన గుండె ఆపరేషన్‌ను చేసి కణతిని తొలగించారు. కాగా రామకృష్ణాచారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని , వైద్య ఖర్చుల వివరాలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.1.50 లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వేముల నాగరాజు, కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ మంగళవారం కలిసి కృతజతలు తెలిపారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా నిలిచినందుకు ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలోని వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు సాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.



గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రాజు



నవతెలంగాణ-సుబేదారి

గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్ రాజు, పెండెం రాజులు అన్నారు. మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల పనివేళలు మార్చాలని కోరుతూ కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలకు ఎంజేపీవింగ్ ఆధ్వర్యంలోవినతిపత్రం అందజేశారు. గురుకుల పాఠశాలలో కేర్‌టేకర్ల నియమించాలని, గురుకుల ఉపాధ్యాయులకు, జిఐఎస్, టిఎస్జిఎల్ఐ సౌకర్యం కల్పించాలని గురుకుల ప్రిన్సిపాల్‌కు లెక్చరర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని, బోధన సిబ్బందికి బోధనేతర పనులు అప్పగించరాదని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎస్ యుటిఎఫ్ ఎంజెపివింగ్ ప్రతినిధులు మాధవి, స్రవంతి, జిల్లా కోశాధికారి డి.కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్.మల్లిక్, కే.మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏచూరి సంస్మరణ సభ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సీపీఐ(ఎం) జాతీయకార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ సెమినార్ హాల్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ ఆల్‌ఇండియా మాజీ అధ్యక్షులు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను నిర్వహించగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల చక్రపాణి, మాజీ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా నాయకులు యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరెర్స్ అధ్యక్షులు అం జన్‌రావు, కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్, సీఐటీయూ కేయు కార్యదర్శి మెట్టురవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని ఇప్పుడు దేశంఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ సంక్షోభం నుండి బయటపడడానికి సోషలిజం ఒక్కటే శాస్త్రీయమైన పద్ధతి అని ఇలాంటి సమయంలో దేశంలోనే పెద్దఎత్తున కార్మిక, కర్షకరంగానికి నా యకత్వం వహిస్తూ ప్రపంచ కమ్యూనిస్టు దేశాలను సమన్వయం చేస్తున్న ఏచూరి మరణం ఈ దేశ ప్రజానీకానికి, శ్రామిక వర్గానికి, అంతర్జాతీయవాదానికి తీరని లోటు అన్నారు. అనంతరం యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి అపరమేధావి అని ఆయన మరణం బాధాకరమన్నారు. నా జీవితకాలంలో సీతారాం ఏచూరితో రెండురోజులు గడిపే అవకాశం వచ్చిందని దానికి ఎంతో సంతోషిస్తున్నానని గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చుకళ్యాణ్, అనుష, సహాయ కార్యదర్శులు జస్వంత్, పరిమళ, కేయూ అధ్యక్షులు సాయికిరణ్, కుమార్, సాయి, రాహుల్ కావ్య, ప్రవళిక, అనూష, శిరీష, సందీప్, రాజ్ కుమార్, ప్రదీప్, నాయ కులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై దృష్టి పెట్టిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం దామెర, ఆత్మకూరు మండలాల గ్రామ మంచినీటి సహాయకులకు సింగల్ పేజ్, 3ఫేజ్ మోటార్లు, పానల్‌బోర్డు, ఎలక్ట్రికల్(విద్యుత్) పరికరాల మరమ్మతులు, నిర్వహణపై శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రతీ గ్రామంలో రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని గ్రామ మంచినీటి సహాయకులు అవగాహనతో ప్రజలకు సేవలందించాలని కోరారు. గ్రామంలో మంచినీటి పైపులైన్‌ల నిర్వహణ, నీటినాణ్యత పరీక్షలు, క్లోరినేషన్ ప్రక్రియపై నాలుగు రోజులు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో స్వచ్ఛ మైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో 100శాతం మిషన్ భగీరథ నీరు అందించాలని లక్ష్యంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి ట్యాంకులను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకట్టకుండా సమన్వయంగా చేపట్టాలన్నారు. పారిశుధ్యం మెరుగుదలకు అనునిత్యం ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.రాజేందర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డిఇ చందునాయక్, ఏఈ సతీష్, సిఐ ఆర్.సంతోష్‌కుమార్, గ్రామ పంచాయతీల మంచినీటి సహాయకులు ఎలక్ట్రిషన్లు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

- వీసీలో ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి సుద ర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈఆర్ఓనెట్ 2.0పై జిల్లాల కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100 శాతం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వేపూర్తి చేయాలన్నారు. ఇంటింటి సర్వేలో ఆధార్‌నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని, ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చే యరాదన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు.

నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బీఎల్ఓ యాప్‌లను అప్ లోడ్ చేయాలని అన్నారు. బీఎల్ఓయాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకటేశ్వర్లు, నారాయణ, తహశీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కర్మచారుల సేవలు మరువలేనివి



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రామపంచాయతీ సఫాయి కర్మచారుల సేవలు మరువలేనివని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ నందు స్వచ్ఛ హి సేవ 2024 సందర్భంగా గ్రామ పంచాయతీ సఫాయి కర్మ చారులను కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ-డిఆర్డిఓ నాగపద్మజ, ఎపిడి సుదీర్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, హసన్ పర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌పిసి కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ లో గల లక్ష్మి ప్రెస్సెస్ కంపెనీ (ఎల్‌పిసి) కార్మికుల సమస్యలు తీర్చుమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు బాధితులు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన ఆయనను వారు కలిసి తమ ఇబ్బందులను తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే స్థానికులను కంపెనీలో తీసుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఎల్‌పిసిలో స్థానిక కార్మికులులమైన తాము కంపెనీలో కొన్నేళ్లుగా పని చేసుకుంటూ, భార్య బిడ్డలను పోషించుకుంటున్నామని తెలిపారు. జనరల్ మేనేజర్ ఒరిస్సా నుండి కార్మికులను తీసుకువచ్చి, చైల్డ్ లేబర్ తో పని చేయిస్తున్నారని వారు తెలిపారు. స్థానికులను ఎలాగైనా తీసివేయాలని జనరల్ మేనేజర్ గణేష్, కాంట్రాక్టర్ కుమారస్వామి ప్రయత్నాలు చేస్తున్నారని వారు తెలిపారు. దీని వల్ల కార్మికులకు సంబంధించిన ఉపాధిలేక 30 కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపన బోయిన సతీష్,తంగేళ్ళపల్లి మహేందర్, మర్రి శ్రీనివాస్,గుంపుల జైపాల్ రెడ్డి, గంగారబోయిన విజయ్ కుమార్, నరిగే రమేష్, కొంగంటి కరుణాకర్, ఎలుక రాజు శ్రీనివాస్, రేనుకుంట్ల రాజేష్ పాల్గొన్నారు.

నిజాయితీగా ప్రజలకు సేవలందించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలకు నిజాయితీగా సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝూసూచించారు.ఇటీవల శిక్షణ పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు కేటాయించబడిన 19 మంది నూతన ట్రైనీ ఎస్సైలు బుధవారం వరంగల్ పోలీస్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని సబ్ ఇన్స్పెక్టర్లను అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందిం చే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే ఉంటుందని. అలాంటి పోలీసు ఉద్యోగాల్లో చేరినందుకు ప్రతిఒక్కరూ గర్వపడాలని. ప్రజలకు సేవలందిస్తూ పోలీస్‌శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

పరకాల : సమస్యల పరిష్కారానికై బాధితులు పోలీస్ స్టేషన్కు వస్తే సత్వరమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పరకాల పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించినప్పుడే సమాజంలో మన బాధ్యతను, సేవలను గుర్తించిన వారు అవుతారన్నారు .ప్రజలకు ఉత్తమ సేవ అందించే విధంగా బాధ్యతలు నిర్వర్తించాలని అన్నారు. పట్టణ కేంద్రంతోపాటు గ్రామాల్లో సిసి కెమెరాలు అమర్చే విధానాన్ని ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. అసాంఘిక కార్యకలాలపై ఉక్కు పాదం మోపాలని, ప్రజల భద్రత పోలీస్ బాధ్యత అనే విధంగా ప్రజలకు గౌరవం పొందేలా విధులు నిర్వర్తించాలని అన్నారు. స్టేషన్లో పొందుపరిచిన రికార్డులను ,లాకప్, మెన్ బారక్ ,టెక్నికల్ రూమ్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటుచేసిన హరితహార కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి రవీందర్, సిఐ క్రాంతికుమార్ ,ఎస్ఐలు రమేష్, నరసింహస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ పులి రమేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్కతుర్తి సర్కిల్‌లోని, ముల్కనూర్, వంగర, ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గెట్టు పంచాయతీలు, సివిల్‌పంచాయతీలు, కేసులు అయిన వారికి ఈనెల 23 నుండి 28 వరకు లోక్ అదాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో ఇరుపక్షాలు రాజీపడితే కేసు కొట్టివేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎస్ఐలు గోదరి రాజకుమార్, సాయిబాబా, దివ్యలు తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే మూటగోపాల్ అన్నారు. గంగపుత్ర బెస్త 14వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం మంగళవారం హన్మకొండలో డోలి రాజలింగం అధ్యక్షతన నిర్వహించగా మూట గోపాల్ హాజరై మాట్లాడుతూ ఇంత పెద్ద సొసైటీని విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీని అభినందించారు. గంగపుత్రుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ గంగపుత్ర జాతి అభివద్ధి కొరకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మారేపల్లి రాజేందర్, ఏలుగు వెంకటేశ్వర్లు, పాక రామచందర్, డి.మొగిలి, కే.సదానందం, టి.రాజేష్ కన్నా,అనిల్‌రామ్మూర్తి, జి.సుగుణలు పాల్గొన్నారు.

నీట్ ప్రవేశాల కౌన్సిలింగ్ వెంటనే ప్రారంభించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-నయీంనగర్

నీట్ ప్రవేశాల కౌన్సిలింగ్‌ను అధికారులు వెంటనే చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. హనుమకొండ, రాంనగర్ లోని కేవీపీఎస్ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం జిల్లాఅధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో మంద సంపత్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతో ఎంతోకష్టపడి దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన విద్యా ర్థులు పేపర్ లీకేజీలు, పరీక్షల్లో జరిగిన తప్పిదాల వలన కోర్టు తీర్పు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదనవ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలకు సంబంధించిన విద్య ,వైద్యం ప్రవేశాల కోసం ప్రభుత్వం విద్య వైద్యం స్థానికతపై 33జీవో ప్రకారం తెలంగాణ విద్య కమిషన్‌కు, రాష్ట్ర విద్యా అధికారులకు ఆదేశాలు జారీచేసినా ఇప్పటికీ మెడికల్ కౌన్సిలింగ్ ప్రారంభానికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు.సుప్రీంకోర్టు ఇచ్చిన గడువును అక్టోబర్ 31 చివరితేదీ ప్రకటించిందని మెడికల్, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సమ యం సరిపోదని తెలిసినా ఎందుకు వెంటనే కౌన్సిలింగ్ చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో అధికారులు, ప్రజా ప్రతినిదులు చెలగాట మాడడం ప్రభుత్వకుట్రగా భావించాల్సి ఉంటుందన్నారు.



వెంటనే మెడికల్ కౌన్సిలింగ్ సెంటర్స్ ని ప్రారంభం చేయాలి లేనియెడల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ , సంఘాలతో పాటు విద్యార్థి ,యువజన సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు రాజేందర్ , సారంగపాణి, జన్ను సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

దేశరక్షణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భాగస్వాములు కావాలని వరంగల్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు.వరంగల్ కిట్స్‌లోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలోని మంగళవారం ఎన్ఎస్ఎస్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్‌డబ్ల్యు డీన్‌స్టూడెంట్ ఎఫైర్స్, ప్రొఫెసర్ ఎం. శ్రీలత, అసోసియేట్ డీన్ ఎం. నర్సింహారావు, అందరు డీన్‌లు, అన్ని హెచ్‌డిలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజికల్ సైన్సెస్, డాక్టర్ సతీష్ చంద్ర, ఎన్ఎస్ఎస్ కో-ప్రోగ్రామ్ ఆఫీసర్ సంతోష్ భార్గవి, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ,పీఆర్వో డాక్టర్ డి.ప్రభాకరాచారి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాలలో..

సుబేదారి : యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోఎన్ ఎస్ ఎస్ అవతరణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి గారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ దేశ సేవలో ముందుండాలని సేవా దక్పథాన్ని కలిగి ఉండాలని అలాగే గ్రామాలలో వివిధ కార్యక్రమాలు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్‌కళాశాల ప్రోగ్రాంఆఫీసర్స్ డాక్టర్ సుంకరి శ్రీదేవి, జరుపుల చందులాల్, డాక్టర్ కనకయ్య విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఎస్‌జీఎఫ్ఐ క్రీడా విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ క్రీడలను జడ్పీహెచ్ఎస్ వేలేర్ కాంప్లెక్స్ హెచ్ఎం జి రాజన్న, మండల విద్యాశాక నోడల్ అధికారి ఎం చంద్రమౌళి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ,ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి , మండలంలోని సెకండరీ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లతో కలసి క్రీడా పోటీలను రెండురోజులు నిర్వహించి విజేతలైన పాఠశాలల టీం లకు మెమోంటోలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జెడ్పిహెచెస్ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పి.సునీల్ కుమార్, స్వప్న, రాజ్ కుమార్, పిఇటిలు, జి.శ్రీకాంత్, కిరణ్మయి, సంజీవ్, స్వామి, ఉపాధ్యాయులు సమ్మయ్య, బాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలన

నవతెలంగాణ-గణపురం

ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల ప్రభావం వల్ల పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయ భాస్కర్, వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్, స్థానిక మండల వ్యవసాయ అధికారి డి. అయిలయ్యతో కలిసి పంటలను క్షేత్ర స్థాయిలో మంగళవారం పరీక్షించారు. అనంతరం పంటల సంరక్షణపై పలు సూచనలిచ్చారు. పత్తి చేనులో నీరు నిల్వ ఉంటే మొక్కలు చనిపోయే అవకాశం ఉందన్నారు. నీరు నిల్వ ఉండకుండా కాలువలు చేసి బయటకు తీయాలని, పై పాటుగా ఎకరానికి 20 కిలోల యూరియా, కిలోల పొటాస్ ఎరువులు వేయాలన్నారు. పూత పిందే, కాయలు రాలుట నివారించడానికి 10గ్రాముల 13-0-45 మందును లీటర్ నీటిలో కలిపి పంటపై పిచికారి చేసుకోవాలని సూచించారు. మిరపలో వేరుకుళ్ళ నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటికి కలిపి స్ప్రేయర్ నాజిల్ తీసి మొక్క మొదలలో పోయాలని సూచించారు. క్షేత్ర సందర్శనలో వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓ పి సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలన్నారు. ఏఎన్ఎంలు ప్రతిరోజు సబ్‌సెంటర్లకు వెళ్లాలన్నారు. అనంతరం బుద్ధారంలోని సబ్ సెంటర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రోగులతో మాట్లాడారు.



మొబైల్ వినియోగాన్ని తగ్గించుకోవాలి

ప్రిన్సిపాల్ కరుణాకర్

నవతెలంగాణ-చిట్యాల


కాలేజీ విద్యార్థులు మొబైల్ వినియోగాన్ని తగ్గించుకోవాలని చదువుపై ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కరుణాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పోషణ్ మాసం కార్యక్రమాన్ని ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమతుల పౌష్టిక ఆహారం తోపాటు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జీవితంలో ముందుకు రావాలంటే విద్య పట్ల అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులు కన్న కలల్ని సహకారం చేసుకోవాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పోషన్ మాసం ప్రోగ్రాం ఉద్దేశం ప్రాముఖ్యత గురించి అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద మాట్లాడుతూ 11ఏండ్ల నుంచి 18ఏండ్ల వయస్సు బాలబాలికలు ఈ దశ కీలకమైందన్నారు. ప్రాముఖ్యత బాల్యవివాహాలపై విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి జ్యోతి అరుణ సంధ్యారాణి పాల్గొన్నారు.



డీవైఎస్ఓను కలిసిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇటీవలే నూతనంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన లావుడ్య జైపాల్ నాయక్ ను మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన డివైఎస్ఓ జైపాల్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివద్ధికి కషి చేస్తూ, ఎక్కువ మొత్తంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన కషి చేస్తానన్నారు. జిల్లా నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తామని హామీ ఇచ్చారని, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జాగరి అజయ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ క్రీడల జిల్లా కార్యదర్శి ఎస్ రమేష్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు ఎస్. సాంబమూర్తి, బాణాల దేవేందర్, వీరన్న, పెంట సదానందం యాదవ్, జిల్లాలోని పీఈటీలు, పిఈడీలు, తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

వైద్యాధికారి మంద శారద

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్


గర్భిణులు, బాలింతలు తగ్గిన పోషకాహారం తీసుకోవాలని వైద్య అధికారి మంద శారద సూచించారు. మంగళవారం పోషణ మాస ఉత్సవాల సందర్భంగా భూపాల పల్లి మండలం మోరంచపల్లి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు తగిన పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు ప్రతి నెలా బరువు, ఎత్తుల పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజా, అంగన్వాడీ టీచర్లు మధుర, హైమా ఆశా కార్యకర్తలు రమ, చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతాయని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్‌పాల్‌రెడ్డి, కన్వీనర్ గుండెల్లి రాజయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో 14,17 సంవత్సరాల బాల బాలికలకు కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్ 68వ పాఠశాల క్రీడా పోటీల ఎంపిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఎంపికకు మండలంలోని 8 పాఠశాల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొనగా 144 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, కన్వీనర్ మాట్లాడుతూ విద్యార్థి సర్వతో ముఖాభివద్ధికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడలతో విద్యార్థులకు, క్రమశిక్షణ, దేశభక్తి, సోదర భావం, నాయకత్వ లక్షణాలు, శారీరక మానసిక, మార్గదర్శ లక్షణాలు ఏర్పడతాయని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పిడి, పిఈటిలు సురేష్ సందీప్, శ్రావణి, శ్రీనివాస్, అజయ్, కార్తీక్, వేల్పుల రాజు, ఇంచర్ల రాజు విద్యార్థులు పాల్గొన్నారు.



మల్లారంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హే సేవ పక్షోత్సవాలు ఈ నెల 17నుంచి అక్టోబర్ 2వరకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజుయాదవ్ ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో మల్లారంలో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించారు.

ఎమ్మెల్యేను కలిసిన బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంగల వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు మంగళవారం హన్మకొండ నక్కలగుట్టలోని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నివాస గహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈ వానాకాలం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసే సన్న ధాన్యంలో తేమ శాతం 14 నాణ్యత ప్రమాణాల మేరకు సేకరించాలని కోరారు. మిల్లర్లకు పెండింగ్ బకాయిలను త్వరితగతిన ఇప్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నడిపెల్లి ప్రశాంత్ రావు, కోశాధికారి కల్లూరి కష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ పెండెం రేపాల్, కార్యవర్గ సభ్యులు నర్సింగరావు, శ్రీనివాస్ రావు, రవీందర్, కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ తయారు చేయాలి

రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ కాలేశ్వరం దేవాలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య అన్నారు. మంగళవారం కాళేశ్వరం కార్యనిర్వహణాధి కార్యాలయంలో దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి, సరస్వతి పుష్కరాలు నిర్వహణకు ఏర్పాట్లు తదితర అంశాలపై దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులతో సమీక్షా సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ కాళేశ్వరం దేవాలయం తెలంగాణలోని ప్రముఖ శైవక్షేత్రమని, ఈ దేవాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించన్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో దేవాలయం అభివద్ధికి సంబంధించిన వివిధ అంశాలను పొందుపరిచాలని సూచించారు. ప్రధానంగా దేవాలయ విస్తరణ, ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడం, పునర్నిర్మాణం, ఆధునీకరణ చేయడం, యాత్రికుకు సదుపాయాలు కల్పన, యాత్రికుల కోసం ఆవాస సదుపాయాలు, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, సురక్షితమైన నీటి సదుపాయాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా ఆలయ పరిసర ప్రాంతాలను అభివద్ధి చేయడం, ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉంచడం, పరిసరాల అభివృద్ధి, ఆలయ పరిసరాల్లో పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్యం, ప్రకతి సంరక్షణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి చర్యలు ప్రవేశ ద్వారం, దేవాలయ ప్రధాన ద్వారాన్ని శిల్ప కళతో అందంగా నిర్మించడం, యాత్రికుల సౌకర్యార్థం విస్తారమైన మండపాల నిర్మాణం, గోదావరి ఘాట్ అభివృద్ధి, గోదావరి నది తీరాన్ని శుభ్రతతో, అందంగా అభివద్ధి చేయడం, స్నాన ఘాట్లను ఏర్పాటు చేయడం వంటివి చేపట్టనున్నట్లు తెలిపారు. దేవాలయం చుట్టూ పర్యాటక మార్గాలను అభివృద్ధి చేయడం, స్థానిక సాంస్కృతిక



ప్రదర్శనలు, మ్యూజియంలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. భద్రతను పెంచేందుకు ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుతో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, దేవాదాయ, పర్యాటక శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీము ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకంగా మంజూరైన నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. గోదావరి వద్ద నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ నుండి వ్యర్ధాలు గోదావరిలో కలుపుతున్నారని ప్రజలు తెలుపగా తక్షణం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అస్థికలు గోదావరిలో కలిపేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దేవాలయ అధీనంలో ఉన్న రూములు ఇవ్వాలని, ఎందుకు ఇవ్వడం లేదని దేవస్థానం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తుల ఆలోచన మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని భక్తులు మన అతిథులని స్పష్టం చేశారు. భక్తులు పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. స్నానాలు ఘాట్ వద్ద సురక్షిత మంచినీరు ఏర్పాట్లు చేయాలన్నారు.

సమాచార పౌర సంబంధాలు, దేవాదాయశాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పనలో రాజీ పడొద్దు అని తెలిపారు కాలేశ్వరం వచ్చే భక్తులు మహిళలు పురుషులు బట్టలు మార్చుకునేందుకు స్నానాలు గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎకో టూరిజం అభివద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు మోడల్ గా ఉండే విధంగా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు.2025లో జరుగనున్న సరస్వతి పుష్కరాలు నిర్వహణకు ఘాట్ సిద్ధం చేయాలని, గోదావరి హారతి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. భక్తులు శని పూజలు చేసిన తదపరి బట్టలు గోదావరిలో వేస్తున్నారని, గోదావరి అపవిత్ర కాకుండా బట్టలు వేసేందుకు ప్రత్యేకంగా డ్రమ్ములు ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. అస్థికలు భద్రపరచేందుకు ప్రత్యేకంగా లాకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 19.39 కోట్ల ఎస్డిఎఫ్ నిధులతో చేపట్టిన పనుల్లో 12.07 కోట్ల విలువ గల పనులు పూర్తి అయ్యాయని మిగిలిన పనుల్లో భూ సమస్య వల్ల 4 పనులు ఆగిపోయాయని,ఒక పని రద్దు జరిగిందని, 3 పనులు ప్రగతిలో ఉన్నాయని పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శ్రీనాధ రావు దేవస్థానం ఈవో మారుతి ఎంపీడీవో వెంకటేశ్వర్లు తాసిల్దార్ రాథోడ్ పాల్గొన్నారు.

దేవస్థానంలో శైలజారామయ్యర్ ప్రత్యేక పూజలు

కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో దేవదయ ధర్మదేయ శాఖ ప్రత్యేక సెక్రటరీ శైలజ రామయ్య ప్రత్యేక పూజలు చేశారు అంతకుముందు దేవస్థానం వేద పండితులు ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

చిన్న కాళేశ్వరం భూసేకరణ పనుల్లో వేగం పెంచాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే, విద్యుత్తు, అటవీ సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్‌తో కలిసి చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం భూ సేకరణ పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. ప్రభుత్వం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టను ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లుగా తెలిపారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్



కింద మందిరం, ఎర్ర, వీరాపూర్, కొత్త చెరువులకు నీటి సరఫరా జరుగుతుందన్నారు.చెరువుల అభివద్ధి కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. మొదటి దశ పంప్ హస్‌లో విద్యుత్ సరఫరా పనులనుపూర్తి చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. భూసేకరణ జరుపుతున్న మండలాలలో సర్వేయర్లను నియమించాలని తెలిపారు.ఇప్పటికే పంట కాలువల నిర్మాణ పనులు పూర్తి కావొచ్చాయని త్వరలో ట్రయల్ రన్ నిర్వహణ కోసం ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.అనంతరం తిమ్మన కుంటలో కేటాయించిన మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించారు. 5.20 ఎకరాలు క్రీడా ప్రాంగణ కోసం కేటాయించగా కొంత భాగం ఆక్రమణకు గురైందని, సర్వే చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చిన్న కాళేశ్వరం ఈ ఈ యాదగిరి, భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ వేంకటేశ్వర్లు, తహశీల్దార్ నాగరాజు, క్రీడల అధికారి జయపాల్ నాయక్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్సైలే కీలకం

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

సమాజంలో పోలీసు విధులు అత్యంత బాధ్యత యుతమయినవని, శాంతి భద్రత పరిరకణలో ఎస్ఐలు కీలకమని, అంకితభావంతో పనిచేసినప్పుడే విధులకు సార్థకత లభిస్తుందని జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ అన్నారు. మంగళ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సైలకు శిక్షణలో భాగంగా 11 పోలీస్ స్టేషన్‌లలో పని చేసేందుకు ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ లో ఉన్న ఎస్సైలు విధి నిర్వహణలో



ప్రత్యేకత చాటుతూ శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించాలని ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఎస్సైలుగా బాధ్యతలు నిర్వహించడం కత్తిమీద సాములాంటిదని అన్నారు. శిక్షణలో చివరి ఘట్టంలో మండల స్థాయి ప్రజల మదిలో తమదైన ముద్ర వేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా భద్రత, నేరాలు, దొంగతనాలు అరికట్టడం, సైబర్ నేరాల నియంత్రణ పోలీసుల లక్ష్యమని, జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన పైన దష్టి పెట్టాలని సూచించారు. ప్రజలు బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగంలో ఎన్నో కఠిన సవాళ్లు ఉంటాయని వాటన్నింటిని సమర్థంగా ఎదుర్కోవాలని, నిజా యతీగా, అంకితభావంతో సేవలు అందించాలని సూచించారు.

సింగరేణి సెక్యూరిటీ నియామకంపై నిర్లక్ష్యం వీడాలి

- ఎస్సీఈయు(సిఐటియు) నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ-కోల్ బెల్ట్

సింగరేణిలో సెక్యూరిటీ సిబ్బంది కొరత ఉన్న ప్పటికీ సిబ్బంది నియామకంలో యాజమాన్యం నిర్లక్ష్యం దేనికి సూచిక అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(ఎస్‌సిఈయు- సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ప్రశ్నించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంస్థలో పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బందిని రిక్రూట్మెంట్ చేసుకోవడానికి యాజ



మాన్యం చిన్నచూపు చూస్తుందన్నారు. ప్రైవేటు వారిని రిక్రూట్మెంట్ చేసుకోవడంలో చూపుతున్న శ్రద్ధ సొంత సిబ్బందిని పెంచుకోవడంలో చూపడం లేదని, సొంతం వద్దు ...పరాయి ముద్దు అన్నట్టు యాజమాన్యం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గత ఆరు నెలల క్రిందట యజమాన్యము అవసరం రీత్యా జమేదార్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి దాదాపుగా 10నెలలు గడుస్తున్నా కూడా పరీక్ష ఎందుకు నిర్వహించడం లేదని, సంస్థలో జూనియర్, సీనియర్ ఇన్స్పెక్టర్ల కొరత కూడా ఉన్నదని, వీటన్నింటినీ చూస్తుంటే అసలు పర్మనెంట్ సెక్యూరిటీ సిబ్బందిని లేకుండా చేసి ప్రైవేట్ వారిని పూర్తిగా నియమించుకునే కుట్ర పన్నుతున్నట్లు అనిపిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వీడి ఐ.ఈ.డి నిబంధనల ప్రకారం జమేదార్, జూనియర్,సీనియర్ ఇన్స్పెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు.



అంగన్‌వాడీలో పోషణ మాసోత్సం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్వాడి పోషణ్ మాసోత్సవాన్ని మంగళవారం సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. బాలింతలు చిన్నారులకు ఆరు నెలలలో లోపు పిల్లలకు తల్లిపాలు పట్టించాలని ఆరు నెలల తర్వాత అనుబంధం ఆహారాన్ని ఇవ్వాలని అన్నారు.అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులుగా అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి, రమాదేవి, వీణ పోషణ్ అభియాన్ బీసీ స్వప్న పంచాయతీ కార్యదర్శి కల్పన ఎం.ఎస్.కె మమత అనూష, ఐ సి పి ఎస్ వెంకటస్వామి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

ప్రిన్సిపల్ జన్ను విజయ కుమార్

నవతెలంగాణ-మహదేవపూర్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో "జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రోగ్రామింగ్ ఆఫీసర్ వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాకళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. ఈ సేవా పథకాన్ని యూనివర్సిటీలకే పరిమితం చేసినప్పటికీ పట్టణాలలో ఉన్న విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల పట్ల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి శ్రీనివాస్, డాక్టర్ పి రాజు, రమేష్ వేముల, డాక్టర్ మాధవి, శాఖమూరి రవీందర్, మాధురి ,సల్లం రమ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ కరుణ జి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం యుగంధర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సేవ దక్పథాన్ని కలిగి ఉండాలని నాయకత్వ లక్షణాలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ చైర్మన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజయ దేవి మాట్లాడారు విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవా భావం పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో చేరి సామాజిక సేవ చేయాలని కోరారు. ప్రోగ్రాం అధికారి ఎం.రవీందర్ మాట్లాడారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో చేరడం ద్వారా విద్యార్థుల మొదటి కర్తవ్యం విద్యాభ్యాసం, సామాజిక సేవతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నరేందర్, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, నరేష్, భరత్ రెడ్డి, రవి, జైపాల్, ఉమామహేశ్వరి, ఆఫీస్ సిబ్బంది రాములు, రవి, కిరణ్, షబ్బీర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరకులు అందజేత

నవతెలంగాణ-రేగొండ

ఇటీవల ప్రమాదశాత్తు షాట్ సర్క్యూట్తో రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన అల్లే స్వప్న ఇల్లు రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో ఇల్లు మొత్తం కాలిపోయి ఇంటిలోని సామాను కాలిపోవడంతో తినడానికి తిండి కట్టుకోవడానికి బట్టలు ఉండ డానికి ఇల్లు లేని పరిస్థితి నెలకొంది. ఈ విషయం సోషల్ మీడియాలో రావడంతో మంగళవారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి స్పందించి రేగొండ మండల ఇంచార్జ్ ఆకుల ప్రతాప్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, బట్టలు, 25కేజీల బియ్యం, ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో వెన్నెపురెడ్డి అర్జున్,చింత కింది రాజు,అఫ్రోజ్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మొగుళపల్లి

మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన జన్నె సాయి శ్రీ ఇటీవలే అనారోగ్యంతో మరణించింది. మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి మతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు,చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, ఎఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్రావు,బిఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్, నేర్పటి శ్రీనివాస్, లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ కలెక్టర్ తిరుందాస్ వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ భక్త మార్కండేయ మహర్షి మేమెంటో అందజేసి చేనేత కండువా కప్పి సత్కరించారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లా రాజరవితేజ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, శకుంతల దేవి, జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు రాణా ప్రతాప్, విశ్వనాథం, కిరణ్, ప్రశాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
బుధవారం | సెప్టెంబర్ 25, 2024 | www.navatelangana.com

కొమ్మూరిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-తరిగొప్పుల

మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వగలబోయినా యాదగిరి గౌడ్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ ఇవ్వడం లేదనే దురుద్దేశంతోనే కొందరు నాయకులు ఆయన పై బురద జల్లే ప్రయత్నం చూస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో పండుగ కనకయ్య, అర్జుల పోషిరెడ్డి, యాకూబ్, ఎర్రవెల్లి పోచయ్య డామెర లూకా, కల్వ రాజు, తలకొక్కుల రవి, కత్తుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవో 25 నిబంధనలను మార్చాలి

నవతెలంగాణ-పాలకుర్తి

అశాస్త్రీయ పద్ధతిలో రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలను మార్చాలని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జీవో 25 అమలు చేయాలని పాఠశాల విద్యాసంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ ద్వారానైనా బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రెచ్చగొట్టే పోస్టులుపెడితే చర్యలు : ఎస్సై

నవతెలంగాణ-కొడకండ్ల

సోషల్ మీడియా గ్రూపులలో వ్యక్తిగతంగా కానీ రాజకీయంగా కానీ అసభ్యకరమైన మాటలు చిత్రాలు పోస్టు ఫార్వర్డ్ చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్సై రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షించేందుకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు సహకరించాలనికోరారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారికైనా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని గండిరామవరంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైనట్లు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, జ్వరాలతో ప్రజలు బాధపడుతుండడంతో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుణ, హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ ఇంచార్జి జయరాజ్, జాల శ్వేతా కిషన్, చుంచు రాజు మాదిగ, రాగల్ల ఉపేందర్ మాదిగ, పైసా రాజశేఖర్ మాదిగ, మాజీ జడ్పీటీసీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీడీవో మల్లికార్జున్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకటరెడ్డి అందించిన చీరలను బాలింతలకు అందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో సరిత, మండల్ స్పెషల్ ఆఫీసర్. రామారావు నాయక్, సిడిపిఓ రమాదేవి, సూపర్ వైజర్. మనోహర్, మెడికల్ ఆఫీసర్ సజన ఏపీఎం. నాగేశ్వరరావు గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

తాటికొండ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి గతంలో మాదిరి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులకు విద్యార్థి నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యునుస్ మాట్లాడుతూ తాటికొండ గ్రామానికి గతంలో ఆర్టీసీ బస్సు నడిచేదని, ఇటీవల బస్సు సర్వీస్ నిలిపివేయడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తాటికొండ, కొత్తపల్లి, జిట్టేగూడెం తదితర గ్రామాల నుండి అనేక మంది విద్యార్థులు, ప్రజలు నిరంతరం డివిజన్ కేంద్రానికి వస్తూ ఉంటారని బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇక్కట్లు తప్పడం లేదన్నారు. అధికారులు స్పందించి తక్షణమే బస్సు సర్వీస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ, రాజకుమార్, జీవన్, రాము పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చవద్దు

నవతెలంగాణ-నర్మెట్ట



రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యం పేర్లు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని నర్మెట్ట మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు జోగిపర్తి ఉపేందర్ డిమాండ్ చేస్తూ తహాశీల్దార్ రామానుజచారి కివినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు జోగిపర్తి ఉపేందర్, రామిని శివరాజు, మెతుకు మధు, కాళ్ల బిక్షపతి, బీరామిని రాజు, మెతుకు సిద్దులు, బీసరాబు మధు, బీబజ్జూరి మనోహర్, బీ.శశికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ట్రస్ట్ అండ

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి గ్రామానికి చెందిన కమ్మగాని సోమయ్య గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యంతో పాటు కూరగాయలు నిత్యావసర సరుకులను అందించామని ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి జిడి హరీష్, ట్రస్టు ప్రతినిధి వర్రె కుమారస్వామి లతోపాటు మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దశమంత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆసుపత్రిలో ఉన్న చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా కార్యకర్తలు ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు లో అత్యధికంగా సభ్యత్వ నమోదును చేసిన బిజెపి మండల కార్యదర్శి వేల్పుల దేవరాజు, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు పబ్బు సంతోష్ లను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు దుబ్బా రాజశేఖర్ గౌడ్, చౌడ రమేష్, నియోజకవర్గ కో-కన్వీనర్ సుంకరనేని కోటీశ్వర్, జిల్లా కార్యదర్శి మూడేపల్లి సోమన్న, జిల్లా అధికార ప్రతినిధులు చింత సజన్ ,కడుదుల నిరంజన్‌రెడ్డి, మండల అధ్యక్షులు దుంపల సంపత్ ,పులిగిల్ల ఉపేందర్, పట్టణ అధ్యక్షుడు పబ్బు సంతోష్ మండల ప్రధాన కార్యదర్శులు మారం రవికుమార్, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ప్రతాప్‌చారి, , భువనగిరి శ్రీను, ఈర్ల రాజు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నుండి పంటలను కాపాడుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రస్తుత వాతావరణ ప్రభావానికి, అధిక వర్షాలకు పత్తి పంటలో కాయ కుళ్ళు తెగులు, నల్లమచ్చ తెగులు తో పాటు రసం పీల్చే పురుగుల ఉధృతి పెరగడంతో తెగుళ్ల నుండి పంటలను కాపాడుకునేందుకు రైతులు మెలకువలు పాటించేందుకు దృష్టి పెట్టాలని పాలకుర్తి డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచలకులు అజ్మీర పరశురాం నాయక్ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల బమ్మెర గ్రామాన్ని మండల వ్యవసాయ అధికారి రేపాల శరత్ చంద్ర తో కలిసి సందర్శించి పత్తి పంటను, వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పత్తి పంటలో కాయ కుళ్ళు తెగులు నివారణతో ప్లాంటమైసిన్ లేదా స్ట్రేప్టో మైసిన్ ఒక గ్రామ కు 10 లీటర్ల నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. నల్ల మచ తెగులు నివారణకు కాపర్ హ్యాపీ క్లోరైడ్ 30 గ్రాములు, ప్లాంట మైసిన్ లేదా స్ట్రే ఫ్లో సైక్లిన్ ఒక గ్రామ కి పది లీటర్ల నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జాటోత్ రాధిక, రైతులు పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయిస్తాం : కలెక్టర్





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన రెండు పడకగదుల ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పేర్కొన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి డబుల్‌బెడ్ రూమ్‌ల విషయం మంగళవారం కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించారు. కలెక్టరేట్‌లో పాలకుర్తి నియోజకవర్గ సమావేశంలో కలెక్టర్ ఎమ్మెల్యేకు వివరిస్తూ పాలకుర్తిలో 2505 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు కాగా 924 పూర్తయినట్లు తెలిపారు. 414 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా 315 మందికి కేటాయించడం జరిగిందన్నారు. 590 మంది లబ్ధిదారులను ఎంపికచేయాల్సి ఉందని త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. రెండు పడక గదుల ఇండ్లకు అక్రమించి గృహప్రవేశాలు చేసుకున్నారని, ప్రభుత్వ భూములు కూడా అక్రమ ణలు జరిగాయని, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో స్వాధీన పరచుకొవాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీఓలు వెంకన్న, కొమరయ్య, హౌసింగ్ ఈఈ దామోదర్ పాల కుర్తి,కొడకండ్ల, దేవరుప్పుల తహశీల్దార్లు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధికి చర్యలు...

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక అభివృద్ధిపై జిల్లా కలెక్టర్‌తో మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ్యులు కోరిన విధంగా నియోజక అభివృద్ధికితప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ అభివద్ధికి రూ.7.45 కోట్లతో చేపట్టిన 181పనులలో ఏవైతే ఇంకా మొదలు పెట్టని పనులు ఉన్నాయో అవి త్వరగా చేపట్టే విధంగా సంబంధిత అధికారులతో సమీక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గంలోని శిథిలావస్థకు చేరుకున్న పశువైద్యశాల తరలింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. చాగల్లు బస్టాండ్ ఏర్పాటు చేయిస్తామన్నారు. సుమారు 2 ఎకరాలలో ఉన్న రైతు వేదిక తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను తొలగించి వాకింగ్ ట్రాక్ తో అందమైన పార్కును జిమ్‌తో సహా నిర్మాణం చేపడతామని, ఎంపిడిఓ కార్యాలయ కాంప్లెక్స్‌లో కార్యాలయాల భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అధికారులు సహకరించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొస్తామన్నారు. డిగ్రీ కళాశాల, గిరిజన వసతి గృహంకు చర్యలు తీసుకోవాలని, కోర్టు, పోలీస్‌స్టేషన్ భవనాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేయాలన్నారు. తాత్కాలిక కార్యాలయాలకు ప్రత్యామ్నాయమార్గాలు చూడాలన్నారు. గిరిజన భవన్ నిర్మాణానికి స్థలపరిశీలన చేయాలన్నారు. చిల్పూర్ దేవాలయం వద్ద ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలన్నారు. పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కుర్చపల్లిలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో 2 గదులు నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్, ఆర్డీఓ వెంకన్న, ఏ.ఓ.మస్తాని, సిపిఓ శ్రీనివాస్,పి.ఆర్.ఈఈ శ్రీనివాసరావు, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

వీధికుక్కల స్టెరిలైజేషన్ మూడు నెలల్లో పూర్తి చేయాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

నవతెలంగాణ-జనగామ



పట్టణంలోని 30 వార్డుల్లో ఉన్నటువంటి వీధికుక్కలను పట్టి, త్వరితగతిన స్టెరిలైజేషన్/ఆపరేషన్ చేయించవలసిందిగా సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని చంపక్ హిల్స్‌లోని జంతువుల జనన నియంత్రణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జంతువుల జనన నియంత్రణ కేంద్రంతో పాటు , పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు పాటించాలని సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ కు సూచించారు. జిల్లాలో దాదాపుగా 1200 వరకు వీధి కుక్కలు ఉన్నాయని, గత రెండు రోజుల నుండి ఈ వీధి కుక్కల జనన నియంత్రణ కార్యక్రమం చేపడుతున్నారా అన్నారు. ఇప్పటివరకు 25 వీధికుక్కలను పట్టినట్లు వివరించారు. ప్రతి బోనులో ఒక్కో వీధి కుక్కను పెట్టాలని, ప్రతిరోజూ 15వరకు వీధి కుక్కలనుపట్టాలని, 90 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

మహిళా శక్తి క్యాంటీన్‌ను సందర్శన...

అనంతరం స్థానికంగా ఉన్న మాతా, శిశు ఆసుపత్రిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ ను సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లోని సీటింగ్, వంటగదిని పరిశీలించి, ఫ్రిడ్జ్, మెనూ తదితరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ 200 మంది వరకు ఈ క్యాంటీన్ ను వినియోగించుకుంటారని, రూ. 8 లక్షలతో ఈ క్యాంటీన్‌ను నిర్మించినట్లు వివరించారు. అలాగే నాణ్యమైన ఆహార ఉత్పత్తులను ఉపయోగించాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ క్యాంటీన్ ను విజయవంతంగా నడపాలని సంబంధిత మహిళా శక్తి సభ్యులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి వసంత, అడిషనల్ డీఆర్డీఏ (సెర్ప్) శ్రీనివాస్, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ వి.గోపయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.మహిపాల్, మహిళాశక్తి క్యాంటీన్ సభ్యులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

- **టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు**



నవతెలంగాణ-జనగామ

గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావులు కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో టిఎస్ యుటిఎఫ్, గురుకుల జేఏసీ 2వదశ నిరసనలో భాగంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాకు టీఎస్‌యుటిఎఫ్, గురుకులాల ఐక్యవేదిక పక్షాన సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు, ఆకుల శ్రీనివాసరావు లు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు వత్తిడి లేకుండా పనిచేసేటట్లు నిర్ణయించాలని యుటిఎఫ్-గురుకుల జేఏసీ డిమాండ్ చేస్తుందన్నారు. విద్యార్థులపై మానసిక వత్తిడి, పౌష్టి కాహారలోపం, శారీరక వ్యాయామం లోపం వివిధ మానసిక రుగ్మతలకు దారి తీసి ఆత్మహత్యలకు కారణమవుతున్నాయని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభు త్వం అన్ని గురుకుల సొసైటీల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ జిఓ నెం.16 జూ లై 2న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో ఉత్తర్వులు ఇచ్చారు అని తెలి పారు. ఈ టైంటేబుల్ శాస్రీయంగా లేదని, విద్యార్థులపై వత్తిడి పెంచేదిగా ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. పనివేళలు విద్యార్థులకు అనుగుణంగా సవరిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోయుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధీర్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్, గురుకుల జేఏసీ నాయకులు కష్ణ, రవీందర్, కిషన్, సత్యంలు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో స్పెషల్ సమ్మరీ రివీజన్ (ఎస్ఎస్ఆర్), ఈఆర్ఓ నెట్ 2.0 పై చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జనగామ జిల్లా సమీకత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాకలెక్టర్, ఎన్నికల అధికారి షేక్‌రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలెక్టోరల్ అధికారి మాట్లాడుతూ గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదుపై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతంపైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ లో ఉన్న ఓటర్ల నమోదుకు సంబంధించి ఫార్మ్ 6,7,8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటింటి సర్వేలో ఆధార్ నంబర్ సేకరణ తప్పనిసరి కాదని, ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదన్నారు. ఇంటింటి సర్వేకు సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు.

యాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29లోపు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన వారి ఓట్లు దగ్గరలో ఉన్న పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత ఎన్నికల ఏఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఓటరుకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంబంధిత అధికారులతో సమావేశమై ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ, పాలకుర్తి, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గాల్లో బీఎల్‌ఓలు ప్రతి ఇంటిని సందర్శించి, ఓటరు జాబితాకు సంబంధించి మార్పులు, చేర్పుల గురించి ఓటర్లకు వివరించాలన్నారు. మరణించిన ఓటర్లను తొలగించడం, ఫొటోగుర్తింపు కార్డుకు సంబంధించి సరిగాలేని ఫొటోలను సేకరించాలన్నారు. ఇంటినంబర్, ఇతర సవరణ కోసం ఫార్మ్-8 ద్వారా ఓటర్ల నుంచి తీసుకోవాలన్నారు. అదే విధంగా 1-1-2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు నమోదుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజలు, విద్యార్థినిలు, యువకులు, మహిళా సంఘాలు, ఎన్జీవోలు, పూర్తిస్థాయిలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్‌లు, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్**



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ స్మారక భవనంలో నిర్వహించినచ సీపీఐ(ఎం) పాలకుర్తి శాఖ మహాసభ సభకు రాపర్తి మంజుల అధ్యక్షత వహించారు. మహాసభల సూచికగా సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్‌కళాశాలలో ఫీజులు కట్టలేక చదువుకు దూరమవుతు న్నారన్నారు. ఉన్నత చదువుల నిమిత్తం జనగామ, స్టేషన్ ఘన్పూర్ కు వెళ్ళ వలసిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రానున్న రోజుల్లో సీపీఐ(ఎం) పార్టీని ప్రజాసంఘాలను పాలకుర్తి టౌన్ లో బలపేతం చేయాలన్నారు. అనంతరం నూతన పాలకుర్తి శాఖ కార్యదర్శిగా దుంపల విగ్నేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సో మన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సిహెచ్ నితిన్, సిహెచ్. సంధ్యా రాణి, ఎం.అంజమ్మ, సిహెచ్.నిఖిల్, డి.రాజు, పి.నాగసాయి, జి.సంతోష్, సంప త్ తదితరులు పాల్గొన్నారు.

వల్మిడి అభివృద్ధి అభినందనీయం : ఆర్డీఓ

నవతెలంగాణ-పాలకుర్తి



సందర్శకుల కోసం వల్మిడి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డిఓ డీఎస్.వెంకన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల వల్మిడిలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం తరహాలో వలిమిడి సీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధి చెందడం ఆనందంగా ఉందన్నారు. వల్మిడి ఆలయ పరిసరాలు అహ్లాదకరమైన వాతావరణంతో విరాజిల్లు ఉన్నాయని పర్యాటకులు వల్మిడి ఆలయాన్ని సందర్శించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి మహా గర్జనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట



విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగల మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం పాలకవర్గాలు సవతి తల్లి ప్రేమను చూపిస్తుంది అని మండి పడ్డారు. ప్రభుత్వం ఇన్నిరోజులు అయినా ఇంకా విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల పక్షాన ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్, దీన, నివేదిక, చిన్మాయి, నిఖిల్, సూర్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువల పదార్థాలు అందించాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



కిశోర బాలికలకు రక్త హీనత తగ్గించేందుకు పోషక విలువ కలిగిన ఆహార పదార్థాలు అందించాలని ఎంపిడివో జలంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బండ్లగూడెంలో పోషణ్‌అభియాన్ మాసం కార్యక్రమంలో భాగంగా రైతువేదికలో ఏసిడిపిఓ సత్యవతి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లతో సమావేశం ఏర్పాటు చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ పోషకాహార లోపం వలన వచ్చే వ్యాధులు పోషకాహారం వలన కలిగే లాభాల గురించి తెలియజేయడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల మెడికల్ అధికారి రవితేజ, హరిక, సహాయ సిడిపిఓ సూపర్ వైజరులు, అంగన్ వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్ ఆస్తులపై లావాదేవీలు నిలిపివేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సీఎంఆర్ బియ్యం విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు భావిస్తున్న రైస్ మిల్లర్ అతని కుటుంబసభ్యుల ఆస్తులపై ఎలాంటి లావాదేవీలు సరిపోద్దని జనగామ సబ్‌రిజిస్ట్రార్‌కు దేవరుప్పుల తహసిల్దార్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రబీ 2022-23, ఖరీఫ్ 2023-24 సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ కోసం దేవేరుప్పల మండలం మన్‌పహాడ్ గ్రామంలోని పి.చంద్ర శేఖర్‌రెడ్డి శ్రీ సాయి రామ్ మోడరన్ బిన్నీ రైస్‌మిల్లుకు కనీస మద్దతు ధర కింద సేకరించిన 1987.560 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ప్రభుత్వానికి బియ్యం పంపిణీ చేసేందుకు కేటాయించారు. రైస్‌మిల్లర్ కేవలం 143.038మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ప్రభుత్వానికి అందజేశారు. కొడకండ్ల డిప్యూటీ తహశీల్దార్ వరి నిల్వల జాయింట్ కస్టోడియన్ ఈనెల 12న శ్రీ సాయిరాం మోడరన్ బిన్నీ రైస్ మిల్లును తనిఖీ చేసి ఇచ్చిన నివేదిక ప్రకారం, రైస్ మిల్లులో కస్టమ్ మిల్లింగ్ కోసం ఇచ్చిన జరిమానా, వడ్డీతో కలిపి రూ.5.67 కోట్ల విలువైన 1774.071 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నిల్వలు లేవని, రైస్ మిల్లు యజమాని నిల్వలను దారి మళ్ళించి ఉంటారని నివేదిక ఇచ్చారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల ప్రకారం రైస్ మిల్లర్‌పై దేవరుప్పల పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేసి, రైస్‌మిల్లర్, అతని కుటుంబ సభ్యుల పేరిట ఉన్న ఆస్తులను గుర్తించి, రికవరీ కోసం రెవెన్యూ రికవరీయాక్ట్‌ను ప్రారంభించాలని దేవరుప్పల తహశీల్దార్‌కు ఆదేశాలు జారి చేశారు. రైస్‌మిల్లర్, అతని కుటుంబసభ్యుల పేరిట ఉన్న ఆస్తులపై ఎటువంటి లావాదేవీలను అనుమతించవద్దని జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్‌లకు లేఖ రాశారు.

సెయింట్ మేరీస్ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సీఎంసహాయనిధికి స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం జనగామ పట్టణంలోని స్థానిక నెహ్రూపార్క్ సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్ రెడ్డి ప్రోత్సాహంతో రూ.25 వేలను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం విద్యార్థుల అందరినీ అభినందించారు.

హాస్టలను తనిఖీ చేసిన డీఎంహెచ్వో మురళీధర్



నవతెలంగాణ- దంతాలపల్లి

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, గిరిజన సాంఘిక సంక్షేమ హాస్టల్లో బుధవారం డి ఎం హెచ్ఓ మురళీధర్ హాస్టల్లోని పరిశు భ్రతను, విద్యార్థుల ఆరోగ్య విషయా లపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టల్ పరిసర ప్రాంతములు శు భ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ తనిఖీలో మండల వైద్యాధికారి చైతన్య, వినోద్,హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులను అందించాలి

జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్



నవతెలంగాణ-నెల్లికుదురు

రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను అందించాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాల కులు శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ తో కలిసి డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించాలని డీలర్లకు సూచిం చారు. ప్రభుత్వ అనుమతి లేని పురుగుల మందులను రైతులకు అమ్మినట్ల యితే చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు పాల్గొన్నారు.

నష్టం చేసే లేబర్ కోడ్స్‌ని వెంటనే రద్దు చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. కేంద్రం లో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా మంగళవారం ఐఎఫ్టియు బయ్యారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్స్ ను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుట కోసం ప్రయత్నిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తోటి కార్మికులు వారి హక్కులని కోల్పోతారని తెలిపారు. మన హక్కుల సాధన కోసం కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఒక తాటి మీదికి వచ్చి కార్మిక హక్కుల కోసం ఉద్యమాలను ఉదతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, జిల్లా నాయకులు పూజల లచ్చయ్య, బత్తుల కష్ణ, గుట్టయ్య, జానీ, జల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి సేవలు అభినందనీయ మని మాటేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభా కర్ అన్నారు.లయన్ పెరుమండ్ల రమేష్-స్వాతి దంపతుల కుమార్తె ఆశ్రిత గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ మాధవ పెద్ది వాణి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మాటేడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు టై,బెల్ట్ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూసి డాక్టర్ వేలూరి శారద,క్లబ్ జోన్ చైర్ పర్సన్ రేవూరి శ్రీదేవి,క్లబ్ కార్యదర్శి ఆమంచి రాధిక, కోశాధికారి గాదే మనీ,డిసి శైలజ,లయన్ ఉమాదేవి, లయన్ రజిని, లయన్ సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, హేమలత, ఎల్లాగౌడ్, సంజయ్ కుమార్, శోభా, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న ఏకలవ్య



నవతెలంగాణ-కొత్తగూడ

ఏకలవ్య గిరిజన గురుకుల పాఠశాలల రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలు ఈ నెల 21, 22 తేదీల్లో సిరిసిల్ల జిల్లా మర్రిమడ్లలో నిర్వహించగా తమ పాఠశాల ఓవరల్ ఛాంపియన్ షిప్ గెలుచుకుందని ప్రిన్సిపాల్ అజయ్ సింగ్ తెలిపారు. ఈ పోటీలలో గ్రూపు నత్యం విభాగం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మోక్షిత, రజిత, హిమబిందులకు అభినందనలు తెలియజేశారు. వీరికి మంచి శిక్షణ ఇచ్చిన గైడ్ టీచర్స్ రాజు మ్యూజిక్, సిహెచ్ కుమార్ ఆర్ట్ కు కతజ్ఞతలు చెప్పారు. ఉపాధ్యాయులు సాగర్ పియిటి స్వేత పాల్గొన్నారు.

'హరివిల్లు'తో విదార్థుల్లో ఉత్సాహం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

హరివిల్లు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో అమలు చేసి విద్యార్థుల్లో ఉత్సాహం నింపాలని మండల నోడల్ అధికారి యాదగిరి అన్నారు. మండలం లోని ఉపాధ్యాయులకు రెండు రోజులుగా హరివిల్లు' పై జాయ్ ఫుల్ లెర్నింగ్ పేరిట జరుగుతున్న శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల సమయ సారిణీలో హరివిల్లుకు ఉదయం 30 నిమిషాల సమయం కేటాయించాలన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి పెరిగి చదువులో మంచి ఫలితాలు వస్తాయన్నారు.ప్రతి ఉపాధా యుడు ప్రశస్త్ ఆప్పు డౌన్లోడ్ చేసుకొని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ రాజు, ఆర్పీలు వై. అశోక్, ఎం. సురేష్ నాయుడు, సిఆర్పీలు, స్వాతి, సుల్తానా పాల్గొన్నా రు.

నెల్లికుదురు : విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు తరగతి గదిలో అనుసరిం చాల్సిన నైపుణ్యాలపై ఉపాధ్యాయులు తీసుకున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మండల నోడల్ ఆఫీసర్ రామదాసు అన్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో హరివిల్లు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువు పట్ల ఇష్టం పెరిగేందుకు వినూత్నమైన పద్ధతుల్లో విద్యాబోధన చేయాలని చెప్పారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రాథమిక విద్యయే పునాది అని ఆయన అన్నారు. అనంతరం మండల రిసోర్స్ పర్సన్స్ లింగమూర్తి చంద్రశేఖర్ యాకయ్య ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎంఐఎస్ కోఆర్డినేటర్ సిఆర్పిలు ఐఈఆర్‌పి లు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు చదువుతోపాటు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భానోతు రాములు అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ 1 మరియు యూనిట్ 2 ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్య నాయక్, సుజాత, సీనియర్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రవీంద్రారెడ్డి శాంతి కుమార్, వాలంటర్లు పాల్గొన్నారు.

పరామర్శ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్ తండ్రి జానయ్య ఇటీవల మరణించగా, జానయ్య దశదిన కర్మకు కేజీ కేఎస్ అధ్యక్షులు యం.వి.రమణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాదుల శ్రీనివాస్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుణ గంటి మోహన్,గౌని వెంకన్న,చిత్తలూరి శ్రీనివాస్, మోడం వెంకటేశ్వర్లు,నరేటి కొమురయ్య రేసు వెంకటేశ్వర్లు,నరేటి సత్యం,పానుగంటి ప్రభాకర్, నరేటి సత్యం, సురేందర్ గౌడ్, గండి వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

187 కేజీల గంజాయి పట్టివేత.. నలుగురిపై కేసు నమోదు..



నవతెలంగాణ-గూడూరు

గూడూరు నుండి హైదరాబాదుకు అక్రమంగా తరలిస్తున్న 187 కేజీల గంజాయి గూడూరు పోలీసులు పట్టుకున్నట్లు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు తెలిపారు. మంగళవారం గూడూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలను వెల్లడించారు. సోమవారం మండలంలోని మాచర్ల గ్రామ సమీపంలోని నేషనల్ హైవే 365 రోడ్డుపై మారుతి సుజికి ఎర్టిగా, మహేంద్ర ఎక్స్ యు కారులో 187 కిలోల సుమారు 46 లక్షల 76 వేల విలువగల గంజాయి పట్టుకున్నారని తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లా కలిమెల గ్రామానికి చెందిన బిల్డింగ్ కాంట్రాక్టర్ మండల నరేష్, ఛత్తీస్‌ఘఢ్ సుక్మా జిల్లాకు చెందిన రాహుల్ ముంజోదార్, అచ్చేలికి చెందిన కూరగాయల వ్యాపారి హరీష్ యాదవ్ అదుపులోకి తీసుకున్నామని, భాషన్ పరార్‌లో ఉన్నట్లు తెలిపారు. గంజాయి పట్టుకున్న పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

దేశానికి కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం..!

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ- మరిపెడ

దేశంలో పెట్టుబడుదారి వ్యవస్థ ఉన్నంతకాలం దోపిడి ఉంటుందని, ప్రజల జీవనస్థితులు దెబ్బతింటునాయని, శ్రీలంక తరహాలో దేశానికి కమ్యూనిస్టులే ప్ర త్యామ్నాయంగా ముందుకు వస్తారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీని వాస్ అన్నారు. మంగళవారం గుండెపూడి గ్రామంలో సీపీఐ (ఎం) మహాసభ రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇటీవల కాలంలో అమరులైన జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఐద్వా నాయకురాలు సుర్నపు సావి త్రిమ్మకు సంతాపం ప్రకటించి వాళ్ల కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సభ కు హాజరైన సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పని అయిపో యిందని, ఎర్రజెండా ఎక్కడుందని హేళన చేస్తున్న వారికి మన పక్కన ఉన్న శ్రీలంక ఒక వేగుచుక్కల ధ్రువతారల వెలిచారని దేశ అధ్యక్ష పదవిని దక్కించుకున్న ఘన చరిత్ర ఎర్రజెండాకుందన్నారు. ఆనాటి ఎర్రజెండా ఇచ్చిన స్ఫూర్తితో గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైత ులకు సమగ్రంగా సర్వేనిరించి వారందరికీ నష్టపరిహారం విడుదల చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయటానికి ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అలసత్వం చేస్తుందని రైతు రుణమాఫీ పూర్తిగా చెయ్యలేదని విమర్శించారు.అలాగే గ్యాస్ ఉచిత కరెంటు ,వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు,ప్రతి మహిళకు 2500 ఇస్తాన సంక్షేమ పథకాలు కూడా ఇప్పటివరకు అమలు కాలేదని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య, మండల కార్యదర్శి దుండి వీరన్న, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న గ్రామ కార్యదర్శి గుండగాని మధుసూదన్, శాఖ కార్యదర్శిలు ఎస్ కె షరీఫ్, అల్లి శ్రీనివాసరెడ్డి, సోషల్ మీడియా బాధ్యులు బోడపట్ల రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు ఎస్ కె మౌలానా, మండల నాయకులు అనంత చారి పాల్గొన్నారు.

రేషనలైజేషన్ జీవోను సవరించాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం

నవతెలంగాణ-మహబూబాబాద్



ఉపాధ్యాయుల సర్దుబాటుకు విద్యాశాఖ జారీ చేసిన జీవో25ను సవరిం చాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం డిమాండ్ చేశారు. స్థానిక కంకరబోడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న హరివిల్లు శిక్షణా కార్యక్రమంలో రేషనలైజేషన్ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లా డుతూ టీచర్ల బదిలీల సమయంలో ఒక విధంగా, సర్దుబాటులో మరో విధంగా వ్యవహరిం చడం సరికాదన్నారు. తక్షణమే రేషనలైజేషన్ ఉత్తర్వులను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.భిక్షపతి, నాయకులు సువర్ణ, కోడూరు శ్రీనివాస్, సరి రామ్, మంగిలాల్, నరేష్,చంద్రమౌళి, కషమూర్తి, రవి కుమార్, ప్రకాష్, అనసూర్య, స్వరూప, మంజుల, బి.హరి(యూటీఎఫ్), నాగరాజు (పీఆర్టీయూ), ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 25 ను వెంటనే ఉపసంహరించాలని టీఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బానోత్ హరినాయక్ అన్నారు మంగళవారం జడ్పీహెచ్ఎస్ కంకర బోర్డ్ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.

తొర్రూరు : ప్రభుత్వ ఉత్తర్వు 25 ను వెంటనే ఉపసంహరించాలని తొర్రూరు ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్‌పిఆర్‌టియు తొర్రూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విష్ణువ్ రెడ్డి,పులి ముత్తిలింగం మాట్లాడుతూ ఈ ఉత్తర్వుల అమలువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుణాత్మక విద్యను పెంపొందిం చాలనే లక్ష్యం నెరవేరుటకు ఆటంకంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల సంఖ్య నిష్పత్తికి అనుగుణంగా మాత్రమే ఉపాధ్యా యుల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా ఉత్తర్వు లను సవరిస్తూ తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గార్ల : ప్రభుత్వ పాఠశాలలో వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులు పాలు చేయాలని, పేద విద్యార్థులను చదువుకు దూరం చేయాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన జీవో 25 ను వెంటనే ఉపసంహరించాలని టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాళోత్ శివ అన్నారు.మండలంలోని ముల్కనూరు జడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో మంగళవారం జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసులు, యం రామచంద్రు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాలాజీ, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-బయ్యారం

జమిలి ఎన్నికల విధానం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక వేజెళ్ళ సైదులు రావు భవనంలో వెంకన్న అధ్యక్షతన సీపీఐ(ఎం) సభ్యుల విస్తత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జెమిలి ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధమని, ఈ విధానం ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మోడి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత దేశం లాంటి అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో ఇది సాధ్యం కాదని అన్నారు. 2021 లో జరగాల్సిన జనాభా లెక్కలు ఇప్పటివరకు జరగలేదని త్వరగా జనాభా, కుల గణన పూర్తి చేయాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో ఒక్క మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగిలిన ఏ పథకం అమలు జరగడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నంబూరి మధు, మల్లికాంబ, వెంకన్న, చంటి, శ్రీను, పురుషోత్తం, ఆనందరావు, నాగేశ్వరరావు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో, విద్యా సాంస్కతిక కార్యక్రమాల్లో పాల్గొని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు దేశం కోసం సమాజ మార్పు కోసం ప్రాణాలు అర్పించిన స్వామి వివేకానంద, అంబేద్కర్, పూలే, మథర్ థెరిస్సా సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, కవిరాజు, ప్రకాష్ బాబు, రఘురాం, సుధాకర్, రామ్మూర్తి, శ్రీనివాస్, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, మహేందర్, సతీష్, యాకన్న, సుభాష్ అధ్యాపకేతర బందం మరియు ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్‌డే (ఎన్ఎస్ఎస్ ఫార్మేషన్ డే) ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజు, ఎన్ఎస్ఎస్ ఫార్మేషన్ డే, ఆవిర్భావం, సేవల గురించి అనేక విషయాలు విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం ఎన్ఎస్ఎస్ పిఓ కే. సంతోష్ మాట్లాడుతూ..సేవ దక్పదము, పేదవారికి చేసే సేవలు, నిర్వహించేటువంటి చైతన్య కార్యక్రమాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికోద్యమ అగ్రనేత ముక్తార్ పాష

విప్లవ ఉద్యమ బాటలో ఆయన సదా జీవించే ఉంటాడు

సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వి



నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్కే. ముక్తార్ పాష కార్మిక ఉద్యమంలో అగ్రస్థాయి నాయకుడని, ఆదివాసి, దళిత, మైనారిటీ, పేద ప్రజల పక్షపాతి అని ఆయన మరణం విప్లవ ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర రావు అన్నారు. ముక్తార్ పాష నాలుగో వర్ధంతి సభ మంగళవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట రామయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సాధినేని మాట్లాడుతూ..దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న బ్రాహ్మణీయ, హిందుత్వ, ఫాసిస్టు విధానాలు, కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన సందర్భంలో పాష లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని ఆయన అన్నారు. విప్లవకారుల ఐక్యతతోనే అది సాధ్యమని వివరిస్తూ అందుకు కషి చేయడమే ఆయనకు నిజమైన వారసులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్ ప్రసంగిస్తూ.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య, పార్టీ నాయకులు గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్, ఊకే పద్మ, ఎడంపాక శ్రీశైలం, నాగేశ్వరరావు ప్రసంగించారు.

పాషా స్మారక స్థూపానికి శంకుస్థాపన..

అమరుడు ముఖ్తార్ పాషా స్మారక స్థూప నిర్మాణానికి మహబూబాబాద్ ఇల్లందు హైవే పక్కన కొత్తపేట మాధురి టైల్స్ సమీపంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బయ్యారం నుండి కొత్తపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు భూర్కా వెంకటయ్య, ఆగబోయిన నర్సక్క, నేతకాని రాకేశ్, రామగిరిబిక్షం, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల రమేష్, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు బోనగిరి మధు, తుడుం వీరభద్రం, ఏపూరి వీరభద్రం,బానోత్ నరసింహ, గంగారపు భిక్షం, మేక పోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన వారికి రేషన్ కార్డు లు అందించాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూ రు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక మంగపతి రావు భవనంలో వంగూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పాటు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకపోవడం వలన అనేక మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. అక్టోబర్ నుండి ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారులను ఎంపిక చేస్తామని సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి ప్రకటించడం హర్షనియమని, ఇండ్ల ఎంపికలో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా,మండల కమిటీ సభ్యులు కందునూరి కవితా, భూక్య హరి,కె.ఈశ్వర్ లింగం, ఎ.వీరాస్వామి, జి.రాజారావు, ఎ.సత్యవతి, యం.నాగమణి, బి.ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కై అహర్నిశలు కృషి చేస్తా

సీపీఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి యాకయ్య



నవతెలంగాణ-తొర్రూరు

ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని సీపీఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన సీపీఎం పార్టీ పట్టణ మహాసభలో కొమ్మనబోయిన యాకయ్యను పట్టణ కార్యదర్శిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ, పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మరియు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు సీపీఎం పట్టణ కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పజెప్పిన తొర్రూరు మండల, పట్టణ, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి పీఆర్టీయూ చేయూత



నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడి గా పని చేస్తున్న రవికుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. బాధిత కుటుం బానికి మండల పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, మండల అసోసియేట్ అధ్యక్షులు తాళ్లపల్లి విద్యాసాగర్, కార్యవర్గ సభ్యుల సహకారంతో రూ. 16 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎన్ఓ బుధారపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడి రవి కుమార్ సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. మతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కళాధర్, విజయ్ కుమార్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు కవిరాజు, సీఆర్పీలు సంతోష్ పాల్గొన్నారు.

స్థాయి కరాటే పోటీలో 'వికాస్' పథకాల పంట

స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలో శ్రీధర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పట్టణంలోని వికాస్ హై స్కూల్ విద్యార్థులు పథకాలు సాధించా రని పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ మంగళవారం తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను అభినంది సన్మానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కరాటే పోటీలో వివిధ విభాగాలలో మా విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ ని సాధించి అత్యంత అధికంగా మెడల్స్ పొందిన పాఠశాలగా నిలిచిందని చెప్పారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు జైలు శిక్ష

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్‌కు మూడు సంవత్సరాలజైలు శిక్ష, 4 వేల రూపాయల జరిమానా విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జ్ మట్ట సరిత మంగళవారం తీర్పునిచ్చారని ఎస్సై ఉపేందర్ తెలిపారు. 2013లో ధరావత్ రాజేష్ నాయక్ పంచాయతీ కార్యాలయంలో అర్ధరాత్రి మహిళతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడగా ఎస్ఐ వెంకటేశ్వర్లు పట్టుకొని కేసు నమోదు చేశారన్నారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష, 4 వేల జరిమానా విధించారన్నారు.

ఎక్సైజ్ శాఖ వాహనాల వేలం

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు గురువారం వేలం వేయబడు తుందని జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ తెలిపారు. వివిధ కేసులలో పట్టుబడిన అశోక్ లేలాండ్ మిని గూడ్స్, 26 ద్విచక్ర వాహనాలకు వేలం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు.. వేలంలో పాల్గొనే వారు 20 వేలు డీడీగురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా కోరారు .



ఫర్టిలైజర్ షాపుల్లో అస్మిక తనిఖీలు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని పిఏసిఎస్, కాటాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి ఓడీసీఎంఎస్ ఫర్టిలైజర్ షాపులలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ తో కలిసి ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం కాల్వపల్లి గ్రామంలోని దుర్గారంలో క్రాప్ బుకింగ్ వెరిఫికేషన్ నిర్వహించారు. స్టాక్ నిర్వహణ రికార్డులను ఎరువుల బస్తాల లార్డ్ నంబర్లను స్టోర్ సర్టిఫికెట్లను పరిశీలించారు. షాపుల్లో ఫైవ్ యాప్ యూరియా స్టాక్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఈపాస్ ఆధారంగా యూరియాను ఫర్టిలైజర్‌ను విక్రయించాలన్నారు. యూరియాను రైతులకు అధిక ధరలకు అమ్మ రాదని, అందుకే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగుల మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో అనుమతి లేకుండా ఫర్టిలై షాపులు నిర్వహించొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ శ్రీధర్, ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు..



వెంకట్‌రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపల్లి గూడెం గ్రామానికి చెందిన బొబ్బా వెంకట్‌రెడ్డి (కాంట మేస్త్రి) అకాల మరణం చెందగా మంగళవారం బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్‌కు చెందిన బొబ్బ విజయరెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మాట్లాడుతూ వెంకటరెడ్డి కుటుంబానికి బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో బొబ్బ ప్రభాకర్‌రెడ్డి, బొబ్బ సత్తిరెడ్డి, బొబ్బ సమ్మిరెడ్డి, బొబ్బ మధుసూదన్‌రెడ్డి, క్రాంతి కుమార్‌రెడ్డి, డీలర్ రాజు, చిట్టిబాబు పాల్గొన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిని జక్కి శ్రీకాంత్

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మాజీ మండల అధ్యక్షులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ "సత్య శోధక్ సమాజ్ సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ మహేష్ కుమార్‌గౌడ్ నియామకంతో ఎస్సీ ఎస్టీ బీసీలు రాజ్యాధికారం వైపు ముందుకెళ్తారని ధీమా వ్యక్తం చేశారు.



విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

కమల సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 153 విద్యార్థులకు, 20 మంది ఉపాధ్యాయులకు ఐడీ కార్డులను మంగళవారం ఎంఈఓ రత్నమాల, ఎంఎస్ఓ రవికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు అందచేసే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, సంస్థ కార్యదర్శి నిర్మల, ఉపాధ్యాయులు నర్సయ్య, ఇమ్మానియల్, లక్ష్మణ్, ఇక్బాల్‌ఖాన్, వినమ్, శ్రీదేవి, ంకటేశ్వర్లు, విజయలక్ష్మి పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన ఓరుగంటి రాజేంద్ర ప్రసాద్ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకొని వారి కుటుంబా నికి ఆర్థికంగా అండగా ఉండాలని సహృదయంతో జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌రావు మంగళవారం మానవత్వ దక్పథంతో వారి కుటుంబానికి రూ.8వేల రూపాయలు ఆర్థికసాయం చేశారు. ఈ సాయాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గంగ్రకోట సుధీర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కవ్వంపల్లి బాబు, ఎంపీటీసీ జన్నారపు శ్రీను, దాసరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గొల్లాలగుడి దేవాలయం ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్‌లోని చారిత్రాత్మక కట్టడం గొల్లాల గుడి దేవాలయం ఘటనపై స్థానిక వెంకటాపూర్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు స్మితఎస్ కుమార్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీన భారత పురావస్తు శాఖ సిబ్బంది గొల్లల గుడి ఆలయాన్ని శుభ్రపరిచే క్రమంలో దేవాలయంలోకి ప్రవేశించగా వారసత్వ కట్టడం గొల్లగుడి ఆలయాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు కనిపించిన ఆనవాళ్లను బట్టి నిర్ధారించుకున్నారు. ఆలయ మండపం మధ్యలో అలంకరించబడిన భాగాన్ని, అలంకరించబడిన తామర మొగ్గను ముక్కలుగా చేసి వాస్తుశిల్పం బాగా దెబ్బతిన్న స్థితిలో నేలపై పడి ఉంది. ఈ సంఘటన పై పురావస్తు శాఖ సిబ్బంది వెంటనే వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్ అధికారులకు తెలియజేశారు. ఈ ఘటనపై వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండల అప్పరావుపేట గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పని రమేష్ సతీమణి తిప్పని రమదేవి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకన్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరిష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,గుజ్జేటి రవి, కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికష్ణ, రావు మైపాల్‌రెడ్డి, బోడ శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ ఉడుముల అశోక్, వెంకటాపురం మాజీ సర్పంచ్ వంగాల బాబు, మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, యాసం హరికష్ణ, ఉడుగుల వెంకటేశ్వర్లు, ఉడుగుల క్రాంతి సంతాపం తెలిపారు.

విద్య, వైద్యం అభివద్ధి సంక్షేమాలపై ప్రత్యేక దృష్టి

5వ ఆర్థిక సంఘం నిధులకు కౌన్సిల్ ఆమోదం
ప్రతిపాదిత 17ఎజెండా అంశాల్లో 16 అంశాలకు ఆమోదం
ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్

విద్య వైద్య అభివృద్ధి సంక్షేమలపై రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అటవి పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయం లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా 15వ ఆర్థిక సంఘం నిధులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు.ప్రస్తుత పాలక వర్గానికి చెందిన 61 వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్ ఎలుగం శ్రీనివాస్ మృతికి సంతాపంగా కౌన్సిల్‌లో మౌనం పాటించారు. 17ఎజెండా అంశాల్లో 16 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. మంత్రిగా మొదటి సారిగా కౌన్సిల్ కు హాజరైన కొండ సురేఖ కు మేయర్, కమిషనర్, ఎమ్మెల్యేలు ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా బల్దియా ఎక్స్ అఫీషియో సభ్య రాలిగా మంత్రి కొండా సురేఖ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జిడబ్ల్యుఎంసీ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాలలో స్టేడియంల ఏర్పాటు కు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ఆమోదం నిమిత్తం పంపాలన్నారు.ప్రాపర్టీ సెల్ఫ్ అసెస్మెంట్ క్రింద ఇంటి యజమానులకు 25 రెట్లు అధికంగా నమోదైన పన్నును మాఫీ చేయుటకు కౌన్సిల్లో తీర్మానించా రని స్పష్టం చేశారు. ఓకే ఇంటికి రెండు నల్లాల పన్ను బిల్లులు వస్తున్న యజమానుల వివరాలు సేకరించి వాటిని రద్దు చేయుటకు ఆమోదించా రు.2050 వరకు జనాభా పెరుగుదలను దష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. రానున్న బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించుటకు అన్ని చెరువులు కుంటలలో గుర్రపు డెక్కలు తొలగించా లన్నారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ లో భూగర్భ, మురుగు నీటి పారుదల ఏర్పాటుకు డి.పి.ఆర్ తయారు చేయుటకు ఎంపిక చేశారు. మున్సిపల్ జనరల్ ఫండ్స్, 15వ ఆర్థిక సంఘం నిధులు, స్మార్ట్ సిటీ ఇతర ప్రభుత్వ నిధులతో



ప్రతిపాదించిన అభివద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్ లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ డివిజ న్లలో అత్య వసర పనుల నిమిత్తం నిధులు కేటాయించామని తెలిపారు.హనుమకొండ ప్రాంతంలో కీలకమైన నయీమ్ నగర్ నాలా విస్తరణ, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వంతెనల విస్తరణ అభివద్ధి పనులు ఇరిగేషన్, జి.డబ్ల్యు.ఎం.సి. ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆరు నెలల్లోనే పూర్తి చేయడం అభినందనీయమన్నారు.

వరంగల్ నగరం ముంపునకు గురికాకుండా ఉండడానికి గాను ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా నాలాలు, అంతర్గత డ్రైనేజీలలో పూడికతీత పనులు చేపట్టడం వల్ల వరద నీరు సాఫీగా నగరం నుండి బయటకు వెళ్లాయి. ములుగు రోడ్ అజార హాస్పిటల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల వరంగల్ నగరంలోని పలు కాలనీలకు ముంపు ప్రమాదం తప్పింది. ఇదే స్ఫూర్తితో మిగిలిన వంతె నలు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా 14 ముఖ్యమైన జంక్షన్ల ను సీతాకోక చిలుక, చెయ్యి ఈఫిల్ టవర్, శంఖం తదితర వినూత్న థీమ్ లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతున్నదని అన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకం కింద వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఆరు మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటికే హన్మకొండ కలెక్టరే ట్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, కాకతీయ యూని వర్సిటీ వద్ద ఇందిరా మహిళా క్యాంటీన్లను ప్రారంభించుకున్నాం. మరో 3 క్యాంటీన్లు బల్దియా ప్రధాన కార్యాలయం, కాజీపేట మున్సిపల్, కాశి బుగ్గ మున్సిపల్ కార్యాలయాల్లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. దీనికి తోడుగా రెండో విడతలో మరో 8 ఇందిరా మహిళా క్యాంటీన్లను జిడబ్ల్యూ ఎంసి పరిధిలో ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా ఇంటింటా చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా వాహనాలు కొనుగోలు చేయుటకు ప్రతి పాదించా రని తెలిపారు. సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాల నిర్వహణ కోసం గతంలో మాదిరిగానే వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు.

వరంగల్ (పశ్చిమ)శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగరంలో ఉన్న సమస్యలపై కార్పొరేటర్లు, అధికారులతో తరచుగా సమావేశాలు నిర్వహించి పరిష్కరించుకోవాలన్నారు. నగరంలో క్రమబద్ధం గా మంచినీటి సరఫరా అన్ని ప్రాంతాలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల అసెంబ్లీ నియోజకవర్గం లోని విలీన గ్రామాలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, ఉపస్థితిలో ఉన్న బావులకు మోటార్లను బిగించి ప్రత్యామ్నాయంగా మంచినీటి సరఫరా చేయవచ్చని తెలిపారు. వీధి దీపాలకు బల్బులు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు.

వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నయీమ్ నగర్ నాలా, బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయడం వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తన నియోజక వర్గ పరిధి లోని జవహర్ నగర్ కాలనీ ఇతర కాలనీలకు వరద ముప్పు తప్పిందని,ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేను, నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.నియోజవర్గంలోని ప్రధాన రహదారు లైన ఖమ్మం రోడ్డు, కరీంనగర్ రోడ్ లపై సెంట్రల్ మీడియన్ ల ఏర్పాటు తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. బల్దియాలో పారిశుద్ధ్య కార్మికుల కొరత ను అధిగమించడానికి 250 మందిని త్వరలో నియమించుటకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.పలువురు కార్పొరేటర్లు తమ వార్డులలో ఉన్న పలు సమ స్యలు డ్రైనేజ్ రోడ్లు వీధి దీపాల ఏర్పాటు పారిశు ద్ధ్యం, కుక్కల కోతుల నివారణ, పార్కుల నిర్వహ ణ తదితర సమస్యల గురించి మంత్రి, మేయర్ దష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోవా ల్సిందిగా సంబంధిత అధికారులను వారు ఆదేశించారు.ఈ సమావేశం లో జీ డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, డిప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్ పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో దళిత యువకుడి దారుణ హత్య

నవతెలంగాణ -తాడ్వాయి

మిరప చేను కూలి పనులకు పోయి దళిత యువకుడు గొడ్డలితో రెండు ముక్కలుగా నరకబడి హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తెలిపిన వివరాల ప్రకారం... ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన లంజపెల్లి రవికుమార్ (26) గత నెల లో వారి నాయనమ్మ మతి చెందడంతో ఇల్లు నక్షత్రం వచ్చిందని, కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామం అయిన అత్తగారింటికి గత నెల ఆగస్టు 8వ తారీకు వెళ్లి, పుట్ట రమేష్ అనే మిర్చి రైతు పొలంలో కూలి నాలి పనులు చేసుకుంటూ బతుకుతున్నాడు. గత మూడు రోజుల క్రితం శనివారం అన్నం తిని పొలం పనుల నిమిత్తం రైతు పొలం వద్దకు వెళ్లాడు. కానీ రాత్రి సమయం దాటిన ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఆ (పుట్ట రమేష్) రైతు ఇంటికి వెళ్లి అడిగారు. ఆ రైతు నాకేమీ తెలియదు అన్నాడు. దీంతో భార్య అత్తమామలు కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై కన్నాయిగూడెం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేస్ నమోదు చేశారు. మంగళవారం కంతనపల్లి చెరువు సమీపంలో ఒక గుర్తు తెలియని మతదేహం కనిపించగా ఆయన శరీరంపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించారు. అయితే ఈ దళిత యువకుడు హత్య ఎవరు చేసి ఉంటారు ? ఎందుకు చేసి ఉంటారు అనే చర్చ



కొనసాగుతుంది. ఆయన చావు చాలా దారుణంగా హత్యకు గురయ్యారు. హత్యకు గురైన లంజపల్లి రవికుమార్‌కు భార్య జ్యోతి ఒక కూతురు ఉన్నారు. హత్య చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఏది ఏమైనా ఈ హత్య సంఘటన మిస్టరీగా మారింది. పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ- ఏటూరు నాగారం (ఐటీడీఏ)

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ కార్యవర్గ సమావేశాన్ని హైదరాబాదులోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించినట్లు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ తెలిపారు. జేఏసీ రాష్ట్ర కార్యవర్గ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉద్యోగుల అన్ని రకాల పెండింగ్ సమస్యలపై చర్చించి 44 అంశాలపై తీర్మానం చేయడం జరిగిందన్నారు. అనంతరం ములుగు జిల్లా జేఏసీ అధ్యక్షులు పోల్‌రాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, భూక్యలాల్ నాయక్, కోశాధికారి, ములుగు సిటీ యూనిట్ కార్యదర్శి .ప్రదీప్, వెంకటాపురం యూనిట్ ప్రెసిడెంట్ వేణు, ఏటూరునాగారం యూనిట్ కార్యదర్శి అశోక్, నాల్గో తరగతి ఉద్యోగుల అధ్యక్షులు గుగులోతు రమేష్, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, అంగన్వాడీ జిల్లా కన్వీనర్ సరోజ, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా



జాయింట్ సెక్రెటరీ శ్రీవాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్‌కుమార్, మువిన్ కుమార్, మహమ్మద్ సాదీక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు మేలు

- సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అందరికీ న్యాయం
- పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రాయపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందని ఉపోద్ఘాటించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. నియోజకవర్గ అభివద్ధికి పాటుపడుతున్నట్లు వివరించారు. ప్రతి



గ్రామాన్ని సస్యశ్యామలం చేయడానికి ప్రజాపాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తదుపరి స్వచ్ఛత హి సేవ సెల్ఫీ పాయింటును ప్రారంభించి సెల్ఫీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ ప్రకాష్, ఏఓ వీరభద్రం, తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాచారం లేకుండా కమిటీ వేయడం సరికాదు

యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాజు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తనతో పాటు పలువురు యాదవులకు సమాచారం లేకుండా యాదవ సంఘం నూతన కమిటీని ఎలా వేస్తారని అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు బొంతల రాజు యాదవ్ ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కొందరు యాదవ సంఘం నాయకులు వారి స్వలాభం కోసం కమిటీ వేసేందుకు పత్రిక ప్రకటన చేయడం సరికాదన్నారు.మండలంలోని అన్ని గ్రామాల యాదవులకు



పూర్తి సమాచారం ఇచ్చాకే నూతన కమిటీ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రాగం ఐలయ్య, మెరుగు రాజయ్య యాదవ్, గాధనవేన బాపు యాదవ్,బానయ్య యాదవ్, సంజీవ్‌యాదవ్, ముత్తయ్య యాదవ్, దుర్గయ్యయాదవ్, మహేందర్‌యాదవ్, పన్నాల కుమారస్వామి యాదవ్ పాల్గొన్నారు.



ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మంగళవారం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహదేవపూర్, పలిమెల మండలాల గ్రామాల్లో సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అంబట్‌పల్లి, దమ్మూర్ గ్రామాల్లో డెంగ్యూ పాజిటివ్ రోగులను గుర్తించి వారి ఇండ్లలో, పరిసరాల్లో పైరిత్రీమ్ మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో అంబటిపల్లి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సోనాజి సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ పుష్ప ,లావణ్య, ఏఎన్ఎంలు శ్రీలత, సుజాత,ఆశాలు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు బందెల సత్తమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వం నమోదు ప్రక్రియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి భాయ్, ప్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ నయీమొద్దీన్, రాందాస్, గోపాల్, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పుస్కుపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, మహదేవపూర్ సీఐ రామచందర్‌రావు, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో మంగళవారం పుస్కుపల్లి గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ, సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వలన నేరాలు నియంత్రించవచ్చు అని, నేరస్తులను పట్టుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చక్రపాణి సివిల్ సీఆర్పి పోలీసులు పాల్గొన్నారు.